ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 26, నవంబర్ 2025 | 16 పేజీలు



# పల్లె పోరుకు.. సమాయత్తం

## మూడు విడతల్లో పోలింగ్

భద్రాద్రి జిల్లాలో 471, ఖమ్మం జిల్లాలో 571 గ్రామ పంచాయతీలు

రాజకీయ పార్టీల్లో కోలాహలం

ఏడాదికి పైగా ఎదురు చూపులు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభాతవార్త ప్రతినిధి :** ఏడాది కాలానికి పైగా ఎదురు చూస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో పోలింగ్ జరిపేందుకు తెలంగాణా ఎన్నికల సంఘం నెంబర్:1085ట్రీజిఎస్ఇసిప్రిఆర్బ2025 తేది: 25.11.2025 పై నోటిఫికేషన్ని విడుదల చేసింది. దీని ప్రకారం ఈనెల 27న తొలి విడత ప్రక్రియ మొదలు కానుంది. ఈరోజున నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై 29 దాకా తీసుకుంటారు. 11.12.2025 తేదీన పోలింగ్ జరుగు తుంది, అదే రోజు మధ్యాహ్నం తర్వాత కౌటింగ్ జరుగుతుంది. అలానే రెండవ విడత లో 30.12.2025 నుంచి 02.12.2025 తేదీల మధ్యన నామినేషన్ల కార్యక్రమం ఉంటుందీ, 14.12.2025 న పోలింగ్.

ఇక మూడవ విడతని పరిశీలిస్తే కనుక, 03.12.2025..05.12.2025ల మధ్యన నామినేషన్లు వేసుకోవచ్చును. 17.12.2025 న ఎన్నిక జరుగుతుంది. అదేరోజు లెక్కింపు ముగిసి పోతుంది. అంటే 27.11.2025న ప్రారంభమయ్యే ఈ ఎన్నికల కార్యక్రమం 17.12.2025 నాటికి ముగియనున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 471 గ్రామ పంచాయతీలు, ఖమ్మం జిల్లాలో 576 పంచాయతీలకు గాను 571 గ్రామ పంచాయతీలకు మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు

2వ పేజీలో...









# భద్రతా వలయంలో.. కర్రిగుట్టలు

## నూతన బేస్ క్యాంపుల నిర్మాణం

సులభతరం కానున్న సెర్చ్ ఆపరేషన్

మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థకం..

**చర్ల, నవంబర్ 25, (ప్రభాతవార్త)** చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన నారాయణపూర్ కాంకేర్ దంతెవాడ బీజాపూర్ సుకుమా జిల్లలో గత నాలుగు దశాబ్దాలుగా ఎదురులేని శక్తుగా ఏకచక్రాదిపత్యంతో అక్కడి ప్రభుత్వంతో పాటు జనతర ప్రభుత్వం ఏర్పాటు సామాంతర పాలన సాగించిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు



2వ పేజీలో...




2వ పేజీలో...

# సామినేని హంతకులను అరెస్టు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతల డిమాండ్

కలెక్టరేట్ ఎదుట పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట

సొమ్మసిల్లిన పలువురు.... మూడుగంటల పాటు ఆందోళన

# రాముడి సన్నిధిలో వస్త్ర కుంభకోణం

రాముడి పేరుతో నకిలీ వ్త్రసాల వ్యాపారం

ఎస్పీఎఫ్ దాడిలో బయటపడిన కాంట్రాక్టర్ అసలు రంగు

3 చీరలు,4 పంచెలు, 8 దోతీలు స్వాధీనం

భక్తి సెంట్‌మెంట్‌ను చీల్చిన దందాగాళ్ళు

పూర్తి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం .. ఈవో దామోదర్‌రావు

కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

దేవస్థాన ప్రతిష్టతను కాపాడాలంటూ గళమెత్తిన భక్తులు



2వ పేజీలో...

# పల్లె పోరుకి సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

18, దమ్మపేట 31, ముల్కలపల్లి 20, పాల్వంచ 36 వెరసి 156 పంచాయతీలకు రెండవ దశలో పోలింగ్ జరుగుతుంది. మూడవ దశ ని పరిశీలిస్తే ఆళ్ళపల్లి మండలంలో 12, గుండాల 11, జూలూర్‌పాడ్ 24, లక్ష్మీదేవిపల్లి 31, సుజాత్‌నగర్ 13, టేకులపల్లి 36, ఇల్లందు 29 మొత్తం కలిపితే 156 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి. మొత్తంగా చూసినపుడు ఈ సంఖ్య 471కి చేరుతుంది. 4168 వార్డులకు 4242 పోలింగ్ కేంద్రాల ద్వారా సభ్యులను ఎన్నుకుంటారు.

అశ్వారావుపేటకు మున్సిపాలిటీ హోదా వచ్చినందున ఈ మండలంలోని గుర్రాలచెర్వు, అశ్వారావుపేట(మేజర్ పంచాయతీ), పేరాయగూడెం గ్రామ పంచాయతీలు రద్దయి మున్సిపాలిటీలో కలిసిన కారణంగా ఈ మూడింటికీ ఎన్నికలు జరగడం లేదు. కాగా పల్లెల్లో అప్పుడే కోలాహలం మొదలైంది. ఏడాదికి పైగా ఎదురు చూస్తున్న అన్ని రాజకీయపార్టీలూ ఈస్థానిక సమరంలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్‌లకు తోడుగా వామపక్షాలు కూడా తమతమ వ్యూహాల్లో మునిగి తేలుతున్నాయి.

**ఖమ్మం జిల్లాలో..**

ఖమ్మం జిల్లాలో మొత్తం 571 గ్రామ పంచాయతీలకు కూడా ఇదే మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతాయి. తొలివిడతలో 192 పంచాయతీలు, 1740 వార్డులు, రెండో విడతలో 183 పంచాయతీలు, 1686 వార్డులు, మూడో విడతలో 196 పంచాయతీలు, 1788 వార్డులలో మొత్తంగా 571 పంచాయతీలు, 5214 వార్డులకు గాను 5214 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

అయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12728 గ్రామ పంచాయతీల్లో 32 గ్రామ పంచాయతీలు మినహాయించి మిగిలిన గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలునిర్వహిస్తున్నారు. ఇట్టి ఎన్నికలు నిలుపుదల చేసిన 32 గ్రామ పంచాయతీల్లో ఖమ్మం జిల్లాలోని ఏన్కూర్ మండలంలో 4గ్రామాలు, పెనుబల్లి మండలంలో ఒక గ్రామ పంచాయతీకి ఎన్నికలు నిర్వహించడం లేదని అధికారులు ప్రకటించారు.

# భద్రతా వలయంలో కర్రిగుట్టలు

(మొదటి పేజీ తరువాయి..)

సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టుల నిర్మూలన చివరి అంఖానికి చేరిందని చెప్పవచ్చు గత రెండేళ్ల కాలంలో మావోయిస్టుల ఏరివేతకు ప్రణాళికా బద్దంగా అడుగులు వేసింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాలలో ప్రతి మూడు కిలోమీటర్ల కు ఫార్వడింగ్ ఆపరేషన్ బేస్ (ఎఫ్ ఓ బి)లను ఏర్పాటు చేసారు. ఆయా క్యాంపుల ద్వారా నిత్యం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతలైన అబూజ్ మఢ్ నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో వరుస సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. మరోవైపు తెలంగాణా సరిహద్దు ప్రాంతాలలో బేస్‌ల ఏర్పాటు చేసి మావోయిస్టులపై ముప్పేట దాడిచేసారు. ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరిగి అనేక మంది మావోయిస్టు కేంద్రకమిటి సభ్యులు అగ్రనేతలు మృతిచెందారు. ఉద్యమాన్ని నడిపించే ముఖ్యనేత నంబాల వంటి నాయకులు మృతిచెందారు. ఇక ఒకే ఒక్క షెల్టర్ జోన్ గా ఉన్న కర్రిగుట్టల్లో మావోయిస్టు నేతలు కేడర్ తలదాచుకోవాల్సి న పరిస్దితులు ఉత్పన్న అవ్వడంతో ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టారు. ఆపరేషన్ కర్రిగుట్టలుమావోయిస్టులే లక్షంగా చేసుకోని కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. కర్రిగుట్టలను టార్గట్ చేసి సిఆర్ పిఎఫ్ కోబ్రా డిఆర్జీ ఎస్టీఎఫ్ బలగాలు సూమారు మూడు రెండునెలలపాటు 10 వేల మంది భద్రతా బలగాలతో భారీ ఆపరేషన్ చేపట్టింది. కర్రిగుట్టలు 280 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం చత్తీస్‌గఢ్ తెలంగాణ రాష్రాలలో విస్తరించి ఉండటం నిటారైన గుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్ గా మారింది. ఆపరేషన్ జరిగిన రెండు నెలలపాటు హెలికాప్టర్లు డ్రోన్లు ధర్మల్ ఇమేజింగ్ వంటి అత్యాధుని పద్దతిలో నిఘా ఉంచి ఆపరేషన్ నిర్వహించారు. ఆ ఆపరేషన్ వేసవికాలం కావడంతో అక్కడ కూబింగ్ భద్రతా బలహాలకు సవాల్ గా మారింది. ఎంతో మంది అనార్యంపాలైనా సెర్చ్ ఆపరేషన్ కొనసాగించారు. ఎన్ కౌంటర్లో ముప్పైకి పైగా మావోయిస్టులు మృతిచెందారు. ఆపరేషన్ కొనసాగుతుండగానే పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం దీంతో కర్రిగుట్టల్లో ఉన్న భద్రతా బలగాలను వెనక్కి రప్పించింది. దీని వలన మావోయిస్టులకు కొంత ఉపశమనం కలిగింది. కర్రిగుట్టల్లోని గుహల్లో దాగి ఉన్న నక్సల్స్ ఇక మనుగడ కష్టతరం అని భావించి లొజగుబాటు ఉపక్రమిజచారు. మరికొందరు అనేక ధఫల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో మృతిచెందగా కేంద్ర కమిటి సభ్యులు ఆశన్న మల్లోజులు రాష్ట్ర కమిటి సభ్యులు చంద్రన్న బండి ప్రకాష్ ఆజాద్ మరికొందరు ముఖ్యనేతలు వివిధ కేడర్లకు చెందిన నాయకులు సభ్యులు భారీగా లొంగిపొయారు. అయితే ఆపరేషన్ కర్రిగుట్టల సమయంలో అక్కడ బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాధ్యపడలేదు. వర్షాకాలంలోను సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన బలగాలు సత్ఫలితాలు సాదించారు. కర్రిగుట్టలను షెల్డర్ జోన్ ఏర్పాటు చేసుకొని మరికొంత మంది మావోయిస్టులు ఉన్నారని వారిని సైతం కట్టడి చేసేందుకు నూతనంగా రెండు బేస్ ల నిర్మాణం చేపట్టగా నూతనంగా వాజేడులో మరో బేస్ ను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం ఆయా బేస్ ల ద్వారా కర్రిగుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు సులభతరం కాగా మావోయిస్టుల మనుగడ మరింత ప్రశ్నార్ధకంగా మారనుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 30 నాటికి మావోయిస్టు రహిత దేశం చూస్తారని ప్రకటించిన గడువులోపే మావోల అంతం తప్పగా అన్న సందేహలు విష్లేషకుల్లో వ్యక్తం అవుతుండగా మావోల అంతం సాద్యంకాదని ఉద్యమానికి అంతం ఉండదని మారో మార్గంలో నూతన విప్లవానికి నాంది పలుకుందని మేధావి వర్గాల వాధనలు వినిపిస్తున్నారు. చత్తీస్‌గఢ్ అటవీప్రాంతంలో నిలవైవున్న అపార ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేసేందుకు అక్కడ అడ్డుగా ఉన్న నక్సల్స్ తొలగిస్తే ఖనిజ సంపద తరలింపుకు మార్గసుగుమం అవుతుందని భావించి ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టిందని మానవ హక్కులసంఘాల నేతలు మేధావి వర్గాల వాధన మరోవైపు ఇప్పటికే ఖనిజ సంపద తరలింపుకు భారీఎత్తున అడవుల్లో యంత్రాలకు చెప్పారని పచ్చని అడవితల్లి ఎర్రనేలగా మారుతుందని సోషల్ మీడియా విషయం చక్కర్లు కొడుతుంది. ఏది ఏమైనప్పటికీ అపరేషన్ కర్రిగుట్టలతో మావోయిస్టుల మనుగడ మరింత కష్టతరం కానుంది...

# రాముడి సన్నిధిలో వ్త్రస కుంభకోణం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు దేశ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తుంటారు. భద్రాద్రి రాముడు నడయాడిన పుణ్యస్థలం వద్ద ఏ వస్తువు కొనుగోలు చేసిన అది మన అదృష్టమేనని భక్తులు భావిస్తుంటారు. అటువంటిది సీతారాములకు సమర్పించిన పట్టువస్త్రాలను కొనుగోలు చేయడమంటే తమ పూర్వజన్మసుకృతంగా ఎగబడుతుంటారు. ఈ తరుణంలో భక్తుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని వ్యాపారంగా మలుచుకుని ధనార్జనకు తెగబడ్డారు ఓ ప్రబుద్ధుడు. వివరాలలోకి వెళితే ... భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు విచ్చేసిన భక్తులు సీతారామలక్ష్మణులకు పట్టువస్త్రాలు వంటివి సమర్పిస్తుంటారు. ఇలా వచ్చిన వస్త్రాలన్నింటిని దేవస్థానం ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించి వేలంపాడుకున్న హెచ్చుపాటదారుడికి సరసమైన ధరలు నిర్ణయించి దేవస్థానం ఆవరణంలోనే ఆంజనేయస్వామి వారి గుడి వద్ద భక్తులకు అమ్ముకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఈ తరుణంలో తాజాగా ఈ టెండర్‌ను దక్కించుకున్న ఓ కాంట్రాక్టర్ మంగళవారం ఉదయం చేసిన పని రామభక్తులను విస్మయానికి గురి చేసింది. భక్తులు సమర్పించిన వస్త్రాలను కాకుండా బయట నుంచి ఇతర బట్టల దుకాణంలో కొనుగోలు చేసిన వస్త్రాలను తీసుకుని వచ్చి ఎటువంటి బిల్లులు లేకుండా భక్తులకు అమ్మేందుకు యత్నించాడు. తెల్లవారుజామున ఈ తతంగం నిర్వహించడానికి ప్రయత్నించగా ఆ సమయంలో విధులు నిర్వర్తిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) హెడ్ కానిస్టేబుల్ గమనించి ప్రశ్నించారు. ఇవి భక్తులు సమర్పించేనవే అని సమర్ధిస్తూ తప్పుడు నెంబర్, ఆధారాలు గల స్టిక్కర్లను అతికించారు. ఆ ఆధారాల ఆధారంగా సదరు భక్తులను ఆరా తీయగా పొంతన లేని సమాధానం చెప్పడంతో ఆ కాంట్రాక్టర్ వద్ద ఉన్న 3 చీరలు, 4 పంచెలు, 8 దోతీలను స్వాధీనం చేసుకుని దేవస్థాన కార్యనిర్వహణాధికారికి ఫిర్యాదు చేశారు.

కాగా ఈ విషయం ఆ నోటా ... ఈ నోటా పాకి దావాళంగా వ్యాప్తి చెందడంతో రామభక్తులు అసహనానికి గురయ్యారు. వ్యాపారాలు చేసేందుకు అనేక మార్గాలు ఉన్నా .. రామయ్య భక్తులనే లక్ష్యంగా చేసుకుని భక్తి ముసుగులో ఇటువంటి పనులు చేయడం సబబు కాదని మండిపడ్డారు. రామయ్యకు సమర్పించే వస్త్రాలు చాలా ఖరీదు అయినవని, వాటిని పక్కదారి పట్టించి వాటి స్థానంలో మార్కెట్లో దొరికే తక్కువ ధర గల వస్త్రాలను స్వామి వారి పేరుతో బిల్లులు లేకుండా అమ్మడం ఎంత సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి వారి చేష్టలకు అడ్డుకట్ట వేసి దేవస్థాన ప్రతిష్టతను కాపాడాలని రామభక్తులు గళమెత్తారు.

**–సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం .. ఈవో దామోదర్‌రావు**

జరిగిన ఘటనపై దేవస్థాన కార్య నిర్వహణాధికారి (ఈవో) కే.దామోదర్‌రావును స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వస్త్రాల కౌంటర్ వద్ద సుమారు 15 జతల వస్త్రాలు అనుమానాస్పదంగా ఉన్నాయని, వాటిని ఎస్పీఎఫ్ సిబ్బంది గుర్తించడం జరిగిందని, ఈ అంశంపై విచారణ చేయడం జరిగిందని, ఇవి భక్తులు సమర్పించినవి కాదని నిర్ధారణకు వచ్చామని, విచారణ చేస్తున్న తరుణంలో భక్తుల నఉంచి సరైన సమాధానం లేనందున, వారు పేర్కొన్న వస్త్రాల సంఖ్యకు, లభ్యమైన వస్త్రాల సంఖ్యకు వ్యత్యాసం ఉండి సీసీ పుటేజీలు ప్రకారం పలు సందేహాలకు తావిచ్చే విధంగా ఉన్నందున ఉద్దేశ్యపూర్వకంగానే అదనంగా వస్త్రాలు తరలించుచున్నట్లుగా భావించి ఈ విషయంలో సంజాయిషీ సమర్పించాల్సి ందిగా వస్త్రాలు సేకరించే కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ చేయడం జరిగిందని, ఇట్టి విషయంలో సీసఈ పుటేజీ పరిశీలించి విచారణ గావించి, నిజ నిర్ధారణ చేసి దోషులను శిక్షించాలని పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఈవో దామోదర్‌రావు తెలియజేశారు.

# సామినేని హంతకులను అరెస్టు చేయాలి

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతల డిమాండ్**

**కలెక్టరేట్ ఎదుట పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట**

**సొమ్మసిల్లిన పలువురు**

**మూడుగంటల పాటు ఆందోళన**

**న్యాయం చేయాలని పాతర్లపాడు మహిళల నినాదాలు**

**ఖమ్మం నవంబర్ 25, ప్రభాతవార్త:**

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్యా నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట మంగళవారం చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మూడుగంటలకు పైగా ఈ ధర్నా ఏకబికిన సాగింది. ఈ ధర్నాకు బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు సైతం మద్దతు ప్రకటించాయి. హత్య జరిగి 26 రోజులవుతున్నా హంతకులను పట్టుకోవటంలో ప్రభుత్వ నిరక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చారు. రామారావు స్వగ్రామం పాతర్లపాడు నుంచి గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. హంతకులను వెంటనే అరెస్టు చేసి తమ గ్రామ మాజీ సర్పంచ్ రామారావు కుటుంబంతో పాటు తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భటి విక్రమార్క, ఆయన సతీమణి నందినికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న నేటి రోజుల్లోనూ పోలీసులు, ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ పోలీసు కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. కలెక్టర్‌కు తమ సమస్య వివరించాలని అఖిలపక్ష నేతలు కదిలిన సమయంలో పోలీసులు ఒక్కసారిగా హడావుడి మొదలుపెట్టారు. దాంతో నిరసనకారుల్లో ఆందోళన మొద్కలై అడ్డుగా ఉన్న బారికేడ్‌లు, పోలీసు వలయాన్ని ఛేదించుకుని కలెక్టరేట్ గేట్ల వరకూ వెళ్లారు. లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. అధికారపార్టీకి పోలీసుల గులాంగిరీ: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీఅధికారపార్టీకి పోలీసులు గులాంగిరీ చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) నాయకున్ని హత్యచేస్తే ఆ పార్టీ నాయకులు అడక్కపోతే ఎవరడుగుతారని పోలీసు కమిషనర్ సునీల్‌దత్‌ను ప్రశ్నించారు. ఇదీ ముమ్మాటికీ రాజకీయ హత్య అంటే భయపెట్టే రీతిలో ఖమ్మం సీపీ వ్యవహారం ఉందన్నారు. రామారావుది పూర్తిగా రాజకీయ హత్య, కాంగ్రెస్ పార్టీ చేసిన హత్య ఇదని పునరుద్ఘాటించారు. సీపీ కాంగ్రెస్ పార్టీ నాయకునిలా వ్యవహరిస్తున్నారన్నారు. కలెక్టర్, సీపీ ఇలానే స్పందించకుండా...నిందితులను అరెస్టు చేయకుండా ఉంటే దీనిని రాష్టవ్యాప్త ఉద్యమంగా మలుచుతామని హెచ్చరించారు. పోలీసులు ఇలా పక్షపాతంగా... నిరక్ష ్యంగా వ్యవహరిస్తే చట్టం పట్ల గౌరవం ఎలా ఉంటు ందని ప్రశ్నించారు. రామారావు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సీపీని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. హాస్యాస్పదంగా పోలీసు విచారణ: పోతినేని సుదర్శన్‌రావుపోలీసు విచారణ అత్యంత హాస్యాస్పదంగా సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. హంతకులను పట్టుకునే దిశగా కాకుండా పక్కదారి పట్టించే రీతిలో విచారణ సాగుతోందన్నారు. పోలీసులపై మల్లు భట్టివిక్రమార్క, ఆయన భార్య నందిని ఒత్తిడి పనిచేస్తోందన్నారు.

**ఖబడ్దార్ భట్టి...**

ఈ హత్యకు ఆయనే బాధ్యత వహించాలి...లేనిపక్షంలో ఇది మరింత ఉధృతరూపం దాల్చుతుందని హెచ్చరించారు. హంతకుల పట్టుకునే వరకూ ఆందోళనలు సాగుతాయని పేర్కొన్నారు. ఇదీ రాజకీయ హత్యే : సీపీఐ, బీఆర్ఎస్, న్యూడెమోక్రసీ నేతలుసామినేని రామారావుది ముమ్మాటికీ రాజకీయ హత్యేనని, హత్యకేసులో నిందితులను తేల్చటంలో పోలీసుల వైఫల్యం కనిపిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకుని, హంతకులను శిక్షించకపోతే శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రామారావు హంత కులు ఇండ్లలో ఉంటే మనం ఆందోళనలు చేయాల్సి వస్తుందంటే ప్రభుత్వ యంత్రాంగం తీరు ఎంత నిరక్ష్యంగా ఉందో అర్థమవుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న భట్టి తీరును తప్పుబట్టారు. దర్యాప్తు సక్రమ పద్ధతిలో సాగట్లేదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ఆరోపించారు. కేసు విచారణలో పోలీసుశాఖ కట్టకథలు అల్లుతోందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మాదినేని రమేశ్, బంతు రాంబాబు, బండి పద్మ, మధిర, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాలరావు, శీలం వెంకట్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, ఎం.సుబ్బా రావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, సామినేని రామారావు సతీమణి స్వరా జ్యం, కుమారుడు విజయ్, చింతకాని మండల కార్యదర్శి రాచబంటి రాము, నాయకులు జానకిరామయ్య తదితరులు పాల్గన్నారు.

# వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శుభవార్త

**వైరా టౌన్ నవంబర్ 25 (ప్రభాత వార్త)**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నీటిపారుదల శాఖా అధికారులు, అఖిల పక్ష నాయకులు, రైతులతో సమావేశమై వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శుభవార్త చెప్పినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులు రెండు పంటలు పండించుకునే విధంగా ఇటీవల కాలంలో 100 కోట్లు వెచ్చించి సీతారామ ప్రాజెక్ట్ నుంచి రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్కు అనుసంధానం చేసి వైరా రిజర్వాయర్ కు ఎప్పుడు నిండుకుండ లాగా ఉంచే విధంగా ఏర్పాటు చేసి తద్వారా రైతులకు రెండు పంటలు పండించుకునేందుకు నీళ్ల పుష్కలంగా ఇవ్వాలని ఏర్పాటు చేసినాము. దాంట్లో భాగంగానే రబీ పంట సాగు డిసెంబర్ మొదటి వారంలో కుడి ఎడమ కాలువల ద్వారా నీళ్లు విడుదల చేస్తామని అఖిలపక్ష నాయకులతో



వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులతో సమావేశమై ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మచ్చ వెంకటేశ్వరరావు(బుజ్జి), కట్ల సంతోష్, శ్రీరామనేని భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పమ్మి అశోక్, యమసాని వెంకటేశ్వరావు, మోత్కూరి వెంకటేశ్వరావు, బొజ్జ రెడ్డి, చింతనిప్పు శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, షేక్ మోలాలి, షేక్ సైదా, పొట్టపల్లి శ్రీను, కోసూరి వెంకటరమణ, తుమ్మల సత్యం, గుత్తా రామారావు, నార్వనేని అశోక్, మంచాల జయరాజు, గుత్తా కళావతి, షేక్ మాస్తాన్, గొల్లపూడి కృష్ణారావు, నాగబోయిన కృష్ణ, శీలం సురేందర్ రెడ్డి, గోసు రాధాకృష్ణ, జవ్వాజి నాగరాజు, గుజ్జర్లపుడి చార్లెస్, అయిలూరి కోటా రెడ్డి, పుల్లం రాజు, షేక్ అల్లిసాహెబ్, యరమాల కృష్ణ రెడ్డి, కారుమంచి లచ్చులు, వున్నావరపు కొండలు, సూర్యదేవర శ్రీధర్, కొల్లి రమేష్, నీటిపారుదల శాఖ అధికారి డి ఈ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్ తో మహిళ మృతి

**బూర్గంపహాడ్ ,నవంబర్ 26, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక పట్టినగర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈవిషయం పై స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జీవనోపాధి కోసం నడుపుకుంటున్న కిరాణా షాపులో విద్యుత్ షాక్కు గురై మేకల రమాదేవి(26) అనే మహిళ మృతి చెందింది. రోజు వారిలానే మంగళవారం యధావిధిగా వ్యాపారం నిమిత్తం షాపు మేకల రమాదేవి షాపును తెరిచేందుకు వెళ్లి షాప్ తలుపు పట్టుకోగా, అప్పటికే అందులో విద్యుత్ ప్రవహించడంతో ఆమెకు ఊహించని విధంగా విద్యుత్ షాక్ తగిలింది. విద్యుత్ షాక్ తగలటంతో ఆమె అక్కడిక్కకడే మృతి చెందింది. ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ లీకేజీ కారణంగానే ఇనుప డోర్కు విద్యుత్ సరఫరా కావడంతో ఇలా జరిగిందనే అనుమానిస్తున్నారు. కళ్ల ముందే రమాదేవి విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈసంఘటనలతో పినపాకపట్టినగర్ లో విషాదఛాయలు అలుముకున్నారు. మృతురాలికి భర్త రామారావు, ఇద్దరు కుమారైలు ఉన్నారు.

## గంగా పార్వతి ఆలయంలో ఆదిశంకరాచార్య ప్రతిష్ఠా మహోత్సవం





**తల్లాడ, నవంబర్ 25, ప్రభాతవార్త**

తల్లాడలోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి శివాలయంలో మంగళవారం 27 నక్షత్రాలు, ఆదిశంకరాచార్య ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా క్షీరాధివాసం, జలాధివాసం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభంకాగా బుధవారంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు, ఆలయ పూజారి, మహిళలు పాల్గొన్నారు.

## ఖాళీ సంచుల కోసం తొక్కిసలాట ఓ రైతు తలకు గాయం

**తల్లాడ, నవంబర్ 25, ప్రభాతవార్త**



తల్లాడ సొసైటీ కార్యాలయంలో ఖాళీ సంచుల కోసం రైతులు ఒక్కసారే ఎగబడటంతో అన్నారుగూడెంకు చెందిన రైతు తాళ్ళూరి జమలయ్య తలకు గాయమైంది. ఖాళీ సంచులు అందకపోవడంతో మంగళవారం ఉదయమే సొసైటీ కార్యాలయంకు చేరుకోగా రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో జరిగిన తొక్కిసలాటలో జమలయ్య తలకు గాయం కాగా, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించుకుని ఇంటికి వెళ్ళే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం రైతులకు ఖాళీ సంచులు కూడా సకాలంలో అందించలేని పరిస్థితిలో ఉండటంతో రాను రాను రైతు పరిస్థిత దయనీయ స్థితికి చేరింది.

### కేజీబీవీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్

**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

పాత లింగా ల గ్రామంలో కేజీబీవీ నీ మండల ప్రత్యేక అధికారి ఎం.వి.మధుసూదన్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సౌకర్యాలు, విద్యా ప్రమా ణాల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.విద్యార్థినిల సంక్షేమంపై మరింత శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించా రు. . రిజిస్టర్లు,స్టాకు,మెనూ అమలు ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ స్వాతి, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొ న్నారు.

## డ్వాక్రా గ్రూపుల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**కారేపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త**

డ్వాక్రా గ్రూపులు ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ తలారి చంద్ర ప్రకాష్ పెద బోయిన ఉమా శంకర్ మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ సంత మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య లు అన్నారు. వైరా క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వడ్డీ లేని రుణాలకు సంబంధించి జరిగిన కార్యక్రమంలో సింగరేణి మండలం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ప్రతిష్టమయ్యే క్రమంలో ప్రభుత్వం అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను ప్రతి సంఘ సభ్యులు పొందాలన్నారు. సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ పీఎం వెంకటేశ్వర్లు రమేష్ అనీఫ్ చింత సుజాత డ్వాక్రా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు

**కామేపల్లి,నవంబర్ 25 ప్రభాతవార్త:**



రైతుల అభివృద్ధి సంక్షేమమే ప్రజా పాల న ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బి.రాంబాబు, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం అన్నారు.కామేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో కొత్త లింగాల,ముచ్చర్ల గ్రామా ల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగో లు కేంద్రాలను మంగళవారం వారు ప్రా రంభించారు.అనంతరం జరిగిన సభలో వారు రైతులను ఉద్దేశించి ప్రసంగించా రు.రైతుల సంక్షేమం కు నిరంతరం పాటు పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. శాసనసభ్యులు కోరం కనకయ్య స్పష్టం చేశారు.రైతులు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగో లు చేస్తుందని,కొనుగోలు కేంద్రాల్లో అమ్ము కున్న రైతులందరికీ సరైన గిట్టుబాటు ధర ఇవ్వటంతో పాటు బోనస్ చెల్లించి లాభం చేకూర్చే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.రైతులకు అధిక లాభం చూపించి ప్రైవేట్ వ్యక్తులు అమ్మే ఆడ, మగ మొక్కజొన్న విత్తనాలను ఎవ రు కొనుగోలు చేయొద్దని కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవీ మధుసూదన్,తహసిల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్,ఏఈఓ లు బి.జగదీశ్వర్,జి.ఉష,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి,కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు,కామేప ల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాం బాబు,మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య కామేపల్లి సొసైటీ సీఈవో గాదె నాగయ్య, ఎస్సై పి.శ్రీకాంత్,ఆత్మ కమిటీ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ,మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్,జిల్లా నాయ కులు షేక్ ఫత్తే మహమ్మద్,తోటకూరి శివయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ఇట్ట శ్రీనివాసరావు,యడ్లపల్లి శేషగిరిరా వు,రాయల వెంకటేశ్వర్లు, అరెమ్ రవి, దేవేండ్ల నాగేశ్వరరావు,దేవేండ్ల రామకృ ష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరికీ పదేళ్లు జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

గంజాయి కలిగిన ఇద్దరికీ 10 సంవత్సరాల జైలు శిక్ష ఇద్దరికీ చెరొక లక్ష రూపాయల జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఎన్. డి.పి.ఎస్.స్పెషల్ జడ్జ్. )ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలం టౌన్ అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి . మహేష్ 2020 సెప్టెంబర్ 15 న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా టాటా కంపెనీ మినీ గూడ్స్ వ్యాన్ అతివేగంగా వస్తుండగా ఆపి పరిశీలించగా 10 ప్లాస్టిక్ గంజాయి ప్యాకెట్లు 226.500 కిలోలు మొత్తం రూపాయలు విలువ రూ.33 లక్షల 97,250 కలిగినవి,ఒడిస్సా రాష్ట్ర మల్కానగిరి జిల్లాకు చెందిన సుజిత్ గోల్డర్, మనోజిత్ రాయి లను అదుపులోకి తీసుకొని ఫిర్యాదు వారిపై చేయగా అప్పటి ఇన్స్పెక్టర్ టి స్వామి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ముగ్గురు సాక్షులను విచారించారు. సుజిత్ గోల్డర్, మనోజిత్ రాయ్ పై నేరం రుజువు కాగా, ఇద్దరికీ పది సంవత్సరముల జైలు శిక్ష, ఇద్దరికీ ఒక లక్ష రూపాయల జరిమానా, జరిమానా చెల్లించనీ యెడల ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సీ. సుధీర్ బాబు లు సహకరించారు.

## సాగర్ కాలవలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం.

**ఏన్కూరు,నవంబర్ 25, ప్రభాతవార్త:**

నాగార్జున సాగర్ కాలవలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఏన్కూరు ఎ స్ఐ నార బోయిన సంధ్య తెలిపారు.ఎస్ఐ సంధ్య తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి బత్తుల దు ర్గాప్రసాద్(28) సంవత్సరాలు గ్రామ సమీపంలో ఉన్న నాగార్జున సాగర్ కాలువలో పడి గల్లంతయ్యాడు.తన అన్నయ్య బత్తుల యల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎ స్ఐ సంధ్య కేసు నమోదు చేశారు.దుర్గాప్రసాద్ ను గాలించేందుకు పోలీస్ సిబ్బం ది..రెస్క్యూ టీం గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని రాజలింగాల గ్రామ సమీపం లో అర్ధరాత్రి సుమారు12:00 గంటల సమయంలో వెలికి తీశారు.దుర్గాప్రసాద్ మృ త దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ కు తరలించి పోస్టు మార్టం నిమిత్తం..దుర్గాప్రసాద్ మృత దేహాన్ని సభ్యులకు అప్పగించారు.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# అమ్మకు అంతిమ వీడ్కోలు

- అంగన్వాడి టీచర్ బింగి కృష్ణవేణి బలవన్మరణం
- జాతీయ అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటిన దిగ్గజం
- చాలీచాలని జీతంతో అప్పుల వేదనకు ఓడిన వైనం
- పిడుగు లాంటి వార్తతో కన్నీరు మున్నీరైన సారపాక ప్రజానీకం





**సారపాక ప్రభాతవార్త :** తల్లిదండ్రుల తరువాత అమ్మ అని నోరారా పిలిపించుకునే స్థానం ఆమెది. పసిపిల్లలు బడి పిల్లలే కానీ పని పిల్లలు కాదని వెలుగెత్తి చెప్పిన తత్వం ఆమెది. చిన్నతనంలోనే ఎందరో పసి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిన సరస్వతి ఆమె. తన విధుల్లోనూ నిబద్ధత తో పాటు అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో సైతం అంచలంచలుగా ప్రతిభ చూపించి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి ఔరా గిరి బిడ్డ ... అని ఎందరో ప్రశంసలు సొంతం చేసుకున్న స్ఫూర్తిదాయకురాలు ఆమె. విధుల పట్ల ఆమెకు ఉన్న నిబద్ధతతో అందరి మన్ననలను దోచుకుంది...! క్రీడల్లోను విజయబావుట ఎగురవేసి అనేక పతకాలు గెలుచుకుంది...! కానీ జీవిత చదరంగంలో చివరికి ఓడింది. ఆమెనే బింగి కృష్ణవేణి.

వివరాలలోకి వెళితే... బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ తాళ్లగుమ్మూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గా 2008 నుంచి విధులు నిర్వహిస్తున్న బింగి కృష్ణవేణి సోమవారం అర్ధరాత్రి ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఈ మేరకు మృతురాలు తల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తూ వేతనం సరిపోక అప్పుల భారంతో తీవ్ర మనస్థాపానికి గురై భర్త రాజు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ రాత్రి కిరాయికి వెళ్ళిన సమయంలో ఆత్మహత్యకు పాల్పడిందని పేర్కొంది. కాగా కృష్ణవేణి మృతుతో తాళ్లగుమ్మూరు గ్రామం తో పాటు సారపాక వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

## మావోయిస్టులకు లొంగుబాటు తప్పదు

- నారాయణపూర్ జిల్లాలో 28 లొంగుబాటు
- మీడియా సమావేశంలో బస్తర్ ఐజి సుందర్ రాజ్

చర్ల, నవంబర్ 25, (ప్రభాతవార్త) :






మావోయిస్టు ముఖ్యనేతలు దేవ్ జీ కేంద్ర కమిటి సభ్యుడు రాందార్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు బర్సె దేవా మరికొంత మంది మావోయిస్టులు కూడా లొంగిపోవాలని బస్తర్ ఐజి పట్టులింగం సుందర్ రాజ్ సూచించారు. నారాయణ పూర్ జిల్లా మంగళవారం 28 మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో శాంతిని నెలకొల్పేందుకు పునరావాస విధానం అమలుచేస్తుంది అని ఈ పథకానికి ఆకర్షితులై అనేక మంది ఇప్పటికే లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారని అన్నారు. లొంగిపోయిన 28మందిలో 19మంది మహిళా మావోయిస్టులు ఉన్నారని వీరందరిపై 89లక్షల రివార్డు ఉందని అన్నారు. లొంగిపోయిన వారిలో పిఎల్ జి ఏ 6 బెటాలియన్ సభ్యుడు ఏరియా కమిటి సభ్యుడు మిలటరీ ప్లాటూన్ కమిటి సభ్యులు సైనిక్ ప్లాటూన్ సభ్యులు ఎస్ జడ్ సిఎం భాస్కర్ గార్డు బృందం సరఫరా సభ్యుల బృందం ఎల్ ఓ ఎస్ కమిటి మెంబర్లు ఉన్నారని తెలిపారు. నారాయణపూర్ జిల్లా పోలీసులు భద్రతా బలగాల సమన్వయంతో సత్ఫలితాలు సాదిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ పతిష్టా మమగై రాబిన్సన్ గుడియా నారాయణపూర్ ఐఏఎస్ శ్రీమతి ఆకాంక్ష శిక్ష ఖల్లో జిల్లా పంచాయతి అధికారి రోషన్ సింగ్ అస్వాల్ సిఆర్ పిఎఫ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మంగళవారం ఖమ్మం పట్టణంకు చెందిన దుగ్గినేని వెంకటేశ్వర్లు,సీతాకుమారి దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేంతవరకు ధర్మయుద్ధం కొనసాగింపు

-ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేంత వరకు దీర్ఘకాలిక ధర్మయుద్ధం కొనసాగుతుందని ఆదివాసీ సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని హరితహోటల్ నందు జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ... భద్రాచలం ఐటిడిఏ కేంద్రంగా డిశంబర్ 29న వేలాదిమందితో ఐటిడిఏ ముట్టడి,2026 సంవత్సరం జనవరి 4న ఆదివాసీ సంఘాలు "ఛలో మేడారం" కార్యక్రమం నిర్వహణ,2026 జనవరి 12న ఛలో నల్లమల ఐటిడిఏ మన్ననూరు ముట్టడి కార్యక్రమం, 2026 జనవరి 19న ఛలో ఉట్నూరు ఐటిడిఏ ముట్టడి, 2026 ఫిబ్రవరి 5 నుంచి మార్చి 10 మధ్యన ఛలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి, ఫిబ్రవరి 9న మహబూబాబాద్, ఫిబ్రవరి 18న భద్రాద్రికొత్తగూడెం,ఫిబ్రవరి 23న ములుగు కలెక్టరేట్, మార్చి 2న - ఆదిలాబాద్, మార్చి 9న ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్లు ముట్టడికి పిలుపునిస్తున్నామని, అనంతరం ఛలో రాజ్‌భవన్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు గుండు శరత్, పాయం సత్యనారాయణ, ఉయికె రవి, కొర్సా నరసింహమూర్తి, పూనెం రాంచందర్, వాసం రామకృష్ణ, పూనెం కృష్ణ, వాసం నాగరాజు, పూనెం వరప్రసాద్, రమణాల లక్ష్మయ్య, ఇర్పా ప్రకాష్, కుంజా శ్రీను, పూనెం వీరభద్రం, సోయం కామరాజు, ఈసాల సురేష్, పర్శిక సతీష్, కొర్సా శ్రీను, ముర్రం వీరభద్రం, తెల్లం రమణయ్య, వర్సా ప్రకాష్, తాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కొత్తపల్లి విద్యార్థి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో 9వ తరగతి చదువుతున్న కొర్సా నాగేంద్రబాబు అనే విద్యార్థి(ఎస్‌జీఎఫ్ఐ) రాష్ట్రస్థాయి పాఠశాలల యూ- 14 ఇయర్స్ ( 14 సంవత్సరాల లోపు ) వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జరుగుతున్న ఈ పోటీలలో ఈనెల 27, 28, 29 తేదీ లలో ఆడనున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నరసింహారావు, పిడి హరికృష్ణ,పీఈటీ గంగరాజు, స్టాఫ్ సెక్రెటరీ శివ, వార్డెన్ బాబురావు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్ధులకు అవగాహన

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం పాఠశాలలో మంగళవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ,జాతీయ సమైక్యత ,పర్సనాలిటీ డెవలప్మెంట్ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన తరగతులను నిర్వహించటం జరిగింది. ప్రస్తుత సమాజంలో జరుగుచున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో పోలీసులు విద్యార్థులకు తెలియజేశారు.



# కార్పొరేషన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నా

- ప్రజల మౌలికావసరాలు తీర్చే బాధ్యత విస్మరించను
- ప్రతి బస్తి, గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- గాజులరాజం బస్తీలో రూ.45లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కొత్తగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త: అభివృద్ధికి కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, గడిచిన రెండేళ్లకాలంలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు, అంతర్గత రహదారులు, విద్యుత్ వంటి అభివృద్ధి పనులు ఎనభై శాతం మేర పూర్తి చేశామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ 57వ డివిజన్ పరిధిలోని గాజులరాజం బస్తి, హనుమాన్ బస్తి పరిధిలో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డుకు, రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ అదనపు పనులకు మంగళవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించే బాధ్యతను విస్మరించబోమని, ప్రతి సమస్యను, ప్రజల ఫిర్యాదులతో పనిలేకుండా వారి అవసరాలను గుర్తించి వాటి పరిష్కారంకోసం కృషిచేస్తున్నామని తెలిపారు. పట్టణంలో శంకుస్థాపనలు పూర్తయిన అభివృద్ధి పనులు నాణ్యతతో పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని, నాణ్యత లోపిస్తే ఉపేక్షి ంచేదిలేదని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షి ంచాల్సిన బాధ్యత కేవలం అధికారులదేకాదని ప్రజలు సైతం ఎలాంటి అనుమానాలున్న సంబంధిత ధికారులకు ఫిర్యాదు చేసి అవినీతికి చోటులేకుండా బాధ్యతా వ్యవహరించాలని కోరారు. . పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు, గుతేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ట్రైని కమిషనర్ అభిలాష్, డిఈ రవి కుమార్, ఏఈ శ్రీకాంత్, మెప్మా డిఎంసీ రాజేష్, మాజీ కౌన్సిలర్ సాహెరా బేగం, 3టౌన్ పట్టణ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎండి యూసఫ్, అబ్దుల్ రహమాన్, మసూద్, జోగం రామ్మూర్తి, బండారి రాములు, డి శ్రీను, మౌలానా, రాజు, పాపారావు, పిల్లి రామస్వామి, జయలక్ష్మి, కృ రమ, సరోజ, రాజకుమారి, కటుకూరి అనూష తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఈనెల 29న జరిగే దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి

- బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరగాలి
- కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈనెల 29న జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్లో జరిగే దీక్షా దివస్ విజయవంతం కోసం సమీక్ష జరిపారు. ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఈనెల 29న జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలతో దళారులను అక్రమాలకు అడ్డుకట్ట

- రైతులకు మద్దతు ధర కల్పించేందుకు విక్రయ కేంద్రాలు దోహదం
- కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి
- పెనగడపలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చుంచుపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతుల శ్రమను దోచుకునే దళారివ్యవస్థకు అడ్డుకట్టపడుతుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సభలో కూనంనేని మాట్లాడుతూ రైతులకు మద్దతుధర కల్పించేందుకు, రవాణాభారాన్ని తగ్గించేందుకు సహకార సంఘాల ద్వారా నియోజకవర్గ వ్యాపితంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు పండించిన వ్రత్తిగింజను కొనుగోలు చేసేవిధంగా ఏర్పాట్లు జరిగాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా, నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తరుగు పేరుతో కోత విధించకుండా సత్వరమే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా, కొనుగోలు చేసిన ధాన్యం యొక్క బస్తాలను తరలించడంలో ఆలస్యం జరగకుండా, ఎప్పటికప్పుడు మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లించాల్సిన నగదును కూడా త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. టార్పాలిన్లు, తూకాల పరికరాలు, తగిన బస్తాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ నూతన కేంద్రం ఏర్పాటుతో పెనగడప పరిసర గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి దూరం వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో సుభాషిణి, ఏఓ రామేశ్వరి, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వీరస్వామి, వి మల్లికార్జున్, సుధాకర్, మన్నే వెంకన్న, హుమయున్, తోట రాజు, జగదాంబ పాల్గొన్నారు.

# కేంద్రం నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి: ఐఎన్టీయూసీ

రుద్రంపూర్, నవంబర్ 25 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను చట్టబద్ధత లేని నాలుగు కోడ్స్‌గా కుదించిన నిర్ణయాన్ని ఖండిస్తూ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, జేఏసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలో ఆందోళనలు నిర్వహించారు. ఐఎన్టీయూసీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని తీవ్ర ఆందోళనలతో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఫిట్ కార్యదర్శిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ యండి.రజాక్, జాక్ నాయకులు పాల్గొని, దేశీయ పారిశ్రామిక రంగాన్ని దేశ-విదేశీ పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కొత్తగూడెం ఏరియా బొగ్గు గనుల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో మరియు డిపార్ట్మెంట్లలో కార్యాలల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గని యాజమాన్యాలకు మెమోరాండాలు సమర్పించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కోడ్స్ పత్రాలను దహనం చేయడం ద్వారా తీవ్ర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు సెంట్రల్ కమిటీ నాయకులు బ్రాంచ్ కమిటీ నాయకులు ఫిట్ కార్యదర్శిలు ఆర్గనైజ్ సెక్రటరీ ఆల్ కమిటీ మెంబర్స్ పాల్గొని విజయవంతం చేశారు.

# లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

- పత్రాలను తగలబెట్టిన జేఏసీ సంఘాలు

రుద్రంపూర్, నవంబర్ 25 ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయన్నారు. కొత్త కోడ్స్ ను రద్దు చేసి పాత 29 చట్టాలనే కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు.ఇట్టి పరిస్థితుల్లోనూ ఆ నాలుగు కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష యూనియన్ ల ఆధ్వర్యంలో ఈ రోజు 25న వెంకటేష్ ఖనీ కోల్ మైన్ లో నాలుగు లేబర్ కోడ్స్ పత్రాలను తగలబెట్టడం జరిగింది, అనంతరం మేనేజర్ మురళికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అన్ని గనుల డిపార్టుమెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపడం జరిగింది. ఈ నెల 26 ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్లకు మెమోరండాలు ఇవ్వడం, అదే రోజు సాయంత్రం 3.30కు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ ముఖ్యనాయకులు టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు పిట్ సెక్రటరీ ఏం ఆర్ కే ప్రసాద్ , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, సిఐటియు నాయకులు శ్రీరామ్మూర్తి ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు గడప



రాజయ్య, గోపు కుమార్, విప్లవ కుమార్, హీరోలాల్, విజయ్, జివిఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, వసంత్, మంగన్ రవి, రాజ్ కుమార్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ బాధితుడికి రూ.3,21,000 రిఫండ్

**- కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్**



**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

జిల్లాలోని జూలూరుపాడు మండలానికి చెందిన జ్యోతిబసు అనే సైబర్ క్రైమ్ బాధితుడికి సైబర్ నేరంలో అతడు పోగొట్టుకున్న మొత్తం నగదు 3,21,000 రూపాయల నగదును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు , జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో తిరిగి అతని ఖాతాలో జమ చేయించడం జరిగింది. జ్యోతిబసు అనే ఆటో డ్రైవర్ కి ఒక గుర్తు తెలియని వ్యక్తి గత నెలలో చుంచుపల్లి లోని ఒక పెట్రోల్ బంకు వద్ద పరిచయమై అతని వద్ద నుండి 3,21,000 రూపాయలను ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా మోసం చేయడం జరిగింది. డబ్బులు పోగొట్టుకున్న బాధితుడు కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరోను సంప్రదించి ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుల అకౌంట్లోని బాధితుని డబ్బును ఫ్రీజ్ చేయించడం జరిగింది. అనంతరం జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో కోర్టు ఉత్తర్వుల ద్వారా బాధితుడికి తన సొమ్మును తిరిగి అతని అకౌంట్లో జమ చేయించారు. గత కొంతకాలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సైబర్ నేరస్తులు మీసేవ కేంద్రాలు, మినీ ఏటిఎం సెంటర్లు, పెట్రోల్ బంకులు, వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్లు వ్యాపారస్తుల వద్దకు వ్చ తమకు నగదు అవసరం ఉందని, తమ బంధువులు ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపిస్తారని, ఎంతో కొంత కమీషన్ ఆశ చూపిం వారిని నమ్మించి, ఆన్లైన్లో మరొక సైబర్ నేరస్తుడి ద్వారా డబ్బులు వేయించి, వీరి వద్దనుండి కమీషన్ మినహాయించి నగదును తీసుకొని వెళ్ళిపోతారు. అనంతరం డబ్బులు ఆన్లైన్లో పంపిన వ్యక్తి చేత సైబర్ క్రైమ్ జరిగినట్లుగా ఫిర్యాదు చేస్తారు. దీనివల్ల కమిషన్ తీసుకొని డబ్బులు ఇచ్చిన వారి అకౌంట్ ఫ్రీజ్ అవుతుంది. అతని అకౌంట్ కి వ్చన డబ్బుకు సమానమైన డబ్బు హోల్డ్ అయ్యి, నిందితులకి వెళ్ళిపోతుంది. అంతేకాకుండా వారి మీద సైబర్ క్రైమ్ రిపోర్ట్ అవుతుంది. కాబట్టి అందరూ ఇటువంటి సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు మీ వద్దకు వచ్చి, ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేస్తాము, మాకు నగదు ఇవ్వండి అని సంప్రదిస్తే వాళ్లు కచ్చితంగా సైబర్ నేరస్తులే అయి ఉంటారని గ్రహించాలి. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి రహస్యంగా సమాచారం అందిం సైబర్ నేరాలకు ప్రజలు గురికాకుండా చూడాలని కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ తెలిపారు.

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి: డిఎస్పి అబ్దుల్ రెహమాన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొంతకాలంగా నమోదవుతున్న డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు. సిబిఐ, ఈడీ , ఐబి , రా వంటి ప్రముఖ ఏజెన్సీల పేరుతో నకిలీ అధికారులు ఆడియో, వీడియో కాల్స్ ద్వారా వారి పేరు మీద లేదా వారి కుటుంబ సభ్యుల పేరు మీద కేసు నమోదయిందని, విచారణ జరుగుతుందని, వారి వివరాలు, బ్యాంక్ అకౌంట్లు, ఫిక్స్డ్ డిపాజిట్ వివరాలు అన్నీ తెలియజేయాలని బెదిరిస్తే ఎవరూ నమ్మవద్దని సూచించారు. స్థానిక పోలీసుల ముందస్తు సమాచారంతో మాత్రమే ఎటువంటి విచారణయినా జరుగుతుందని ప్రజలందరూ గ్రహించి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డబ్బును సులభంగా, వేగంగా సంపాదించాలనే అత్యాశతో లేదా ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల వలలో పడి వారు చెప్పిన విధంగా నకిలీ కంపెనీలలో ఇన్వెస్ట్మెంట్ చేస్తూ చదువుకున్నవారే పెద్ద మొత్తంలో నగదును నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధమని, సైబర్ నేరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులు, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు, మెసేజ్ లకు స్పందించవద్దని, సైబర్ నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో గాని, జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో గానీ లేదంటే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

జాతీయస్థాయిలో జల్ సంచయ్‌జన్ భాగీధారి అవార్డును పొందడాన్ని హర్షిస్తూ భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్ లో మంగళవారం జరిగిన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీకి వచ్చిన జిల్లా కలెక్టర్ ను కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్వాల శాలువా బొకేలతో



సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ వసుపులేటి వీరబాబు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, వై వెంకటేశ్వరరావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సార్ ప్లీజ్.. మా వేతనాలు ఇప్పించండి..

**- ఫీల్డ్ అసిస్టెంట్ మండల అధ్యక్షుడు జీవి**



**చంద్రుగొండ ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉపాధి హామీ లో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెం పెండింగ్లో ఉన్న వేతనాలు ఇప్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడు జి వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ ను కోరినారు. మంగళవారం మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యటనలో భాగంగా కలెక్టర్ ను వారు జిల్లాలోని అన్నపరెడ్డి పల్లి, చంద్రుగొండ మండలాలకుచెందిన ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని అధ్యక్షులు గద్దల వెంకటేశ్వర్లు వేడుకున్నాడు స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి

**- ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ధర్నా**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 25:**

ఇందిరమ్మ కమిటీలు, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన నిరుపేద కుటుంబాల వారు అందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రవి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన పార్టీ అధికారంలోకి వచ్చాక రాజకీయం జోక్యంతో, ఇందిరమ్మ కమిటీల పేరుతో అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించడంతో పాటు ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పూర్తి పారదర్శకంగా అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల మండలంలో పేదలను సమీకరించి రాజకీయాల కతీతంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పారుపల్లి బాబురావు, బాలకోటి, వెంకటమ్మ, పద్మావతి, శేఖర్, శివకుమార్, రంజిత్ కుమార్, కృష్ణవేణి, అనసూయ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళల అభివృద్ధి సాధ్యం

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- జగన్నాధపురం, కేశవాపురంలో ఇందిరమ్మ చీరల పంపిణీ**

**పాల్వంచ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళల అభివృద్ధి సాధ్యం అని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం, కేశవాపురం గ్రామాలలో జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రోజే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారన్నారు. మహిళల పేరు మీద రేషన్ కార్డుల పంపిణీ, 200 యూనిట్ల లోపు విద్యుత్తు ఉచితం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ వంటి పథకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, గంధం నరసింహారావు, జగన్నాధపురం గ్రామ సమైక్య మోనిక, తోట రమాదేవి, మాధవి, తోట లక్ష్మీ ్మ, కుమారి, కవిత, కేశవాపురం గ్రామ సమైక్య మాలోతు సుగుణ, బండి జానకమ్మ, కళావతి, గంధం ఈశ్వరమ్మ, రాంశెట్టి లక్ష్మి ్మ, అల్లం స్వరూప, గుజ్జుల నాగమణి, గ్రామస్తులు బాలాజీ నాయక్, సతీష్, బ్రహ్మాచారి, నాగేష్, ఉదయ్ కుమార్, చిన్న రాములు, రాకేష్, రమేష్, బాలాజీ, భాను ప్రసాద్, పూజారి బాబురావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిఎమ్ అండ్ హెచ్ఓకు ఉద్యోగుల సంఘం సన్మానం...

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన వైద్య అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తుకారాం రాథోడ్‌ను మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని వైద్యాధికారి ఛాంబర్‌లో జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలకు శుభాకాంక్షలు తెలుపుతూ, నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ... ఇటీవల వీఆర్వోలు, డిపిఓలుగా పలువురు ఉద్యోగులు నియమితులయ్యారని, వారి స్థానంలో అనేక సంవత్సరాలుగా నాల్గవ తరగతి ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్న అర్హులైన సిబ్బందికి పదోన్నతులు ఇప్పించాల్సింది అని వినతిపత్రాన్ని నూతన వైద్య అధికారికి సమర్పించారు. వారి అభ్యర్థనపై స్పందించిన వైద్యాధికారి తుకారాం రాథోడ్ ఉద్యోగుల సమస్యలను పరిశీలించి, సాధ్యమైన మేర చర్యలు తీసుకునేందుకు తాను సానుకూలంగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు. అర్హత, సీనియారిటీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, సంబంధిత



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు

**- 4782 మహిళా సంఘాలకు రూ.4 కోట్ల 99 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణ సొమ్ము జమ**

**- మధిరలో రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్**



**మధిర, నవంబర్ 25 ప్రభాతవార్త:** మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మధిర నియోజక వర్గంకు సంబంధించి 4782 మహిళా సంఘాలకు రూ. 4 కోట్ల 99 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం కింద పంపిణీ చేశామని అన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణి జరిగిందన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడతత్వరలోనేప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాళ్ల బండి రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సూరం కిషోర్, ఆత్మ చైర్మన్ రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు, మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉందని కాంగ్రెస్ నాయకులు ఆగడాలు

**- ఎరువుల పంపిణీపై అక్రమాలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం: మాదినేని వీరభద్రరావు**



**బోనకల్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోవిందాపురం ఎల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు విరిగిపోయాయని లక్షీ ్మపురం సొసైటీ అధ్యక్షులు, సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని వీరభద్రరావు, గోవిందాపురం ఎల్ మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం సొసైటీ కార్యాలయంలో రైతులకు ఎరువులు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఎంతో ప్రశాంతంగా రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు పంపిణీ జరుగుతుండగా కాంగ్రెస్ నాయకులు పథకం ప్రకారం ఘర్షణలు సృష్టించారని తెలిపారు. ఇందులో ప్రధానంగా ఉమ్మనేని రమేష్, అతని తండ్రి ఉమ్మనేని బాబు సిపిఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వర హత్య కేసులో నిందితులుగా ఉన్నారని తెలిపారు. ఉమ్మనేని రమేష్ పలు చైన్ దొంగతనాల కేసులో జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు. సాదం కొండలరావు ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య కేసులో నిందితుడని తెలిపారు. సాదం కొండలరావు గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎర్రబోయిన సింహాద్రికి లోని ఇప్పిస్తానని చెప్పి పాస్ బుక్ తీసుకొని ఆ భూమిని వేరే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించాడని తెలిపారు. ఆ భూమి మీద రైతుకు రెండు లక్షల ఇచ్చి, కొండలరావు రూ.9 లక్షలు అక్రమంగా తీసుకున్నాడుని తెలిపారు. పాసుబుక్ లేకుండా ఎరువులు ఇవ్వాలని తమను డిమాండ్ చేయగా అందుకు అంగీకరించలేదని వీరభద్రరావు తెలిపారు. వీరు కాంగ్రెస్ పేరుతో ఇటువంటి దందాలు చేస్తూ గ్రామంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన తెలిపారు. ఎరువులను రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేస్తుంటే కాంగ్రెస్ కు చెందిన రైతులు కూడా గొడవలు ఎందుకు చేస్తున్నారని వారిని నిలదీశారని తెలిపారు. నేటి వరకు అంతా సవ్యంగానే ఎరువులు పంపిణీ జరుగుతుందని కాంగ్రెస్ కు చెందిన రైతులు సైతం ఎరువుల పంపిణీ విధానాన్ని అభినందించారని తెలిపారు. ఎటువంటి అవకతవకలకు, రాజకీయాలకు తావు లేకుండా భూమి ఉన్న ప్రతి ఒక్కరికి పాసుబుక్ ఆధారంగా వచ్చిన ప్రతి రైతుకి ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ రైతులు వారికి తెలిపారని తెలిపారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే మీ కాంగ్రెస్ నాయకులతో కమిటీ వేసుకొని విచారణలో తాను తప్పు చేసినట్లు రుజువైతే సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని మాదినేని వీరభద్రరావు సవాల్ విసిరారు. పైన పేర్కొన్న ఐదుగురు నిత్యం సెటిల్మెంట్, ఇసుక దందా, గ్రావెల్ దందా చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి అరాచక వాదులు కాంగ్రెస్ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నారని, దీనిని ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు గుర్తించాలని వారు కోరారు. రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని, వచ్చిన యూరియాను ఏ ఒక్క రైతు నష్టపోకుండా పొలం ఉన్న ప్రతి రైతుకి ఎరువులు అందిస్తున్న ఘనత లక్షీ ్మపురం సొసైటీకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పేరు చెప్పుకుంటూ మోసం చేయటం వారికి అలవాటుగా మారిందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూలులో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, ఆక్రమించుకొని చుట్టాల పేరు మీద పాసుబుక్ చేయించిన చరిత్ర వారిదని తెలిపారు. విలేకరుల సమావేశంలో షేక్ జాన్ మియా, పుచ్చకాయల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధిర కోర్టులో శాఖా పరమైన తనిఖీలు

**- ప్రజలకు నాణ్యమైన న్యాయ సేవలే లక్షం**

**- జిల్లా అదనపు న్యాయమూర్తి మారగాని శ్రీనివాస్**

**మధిర నవంబర్ 25 ప్రభాతవార్త :**



శాఖా పరమైన తనిఖీలలో భాగంగా జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి మారగాని శ్రీనివాస్ మంగళవారం మధిర కోర్టును సందర్శించారు. కోర్టులో శాఖా పరమైన తనిఖీల్లో కోర్టు రికార్డులు, పెండింగ్ కేసుల స్థితి, రోజువారీ విచారణ ప్రక్రియ, కోర్టు పరిపాలన, కక్షి దారులకు అందిస్తున్న సేవలు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో జడ్జి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ "న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అవసరమైన మౌలిక మార్పులు అవగాహన పరిస్థితులను నిర్వహించే బాధ్యత మన అందరిది అన్నారు. కోర్టులకు వచ్చే ప్రతీ కక్షి దారునికి సమయానికి న్యాయం అందించేందుకు సిబ్బంది, అధికారులు తమ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు. రెండు కోర్టుల సిబ్బంది ని సమన్వయం చేసుకుంటూ పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్న స్థానిక న్యాయమూర్తి దీప్తి వేముల ను అభినందించారు. అంతేకాకుండా, "ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో పనిచేస్తేనే న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. కేసుల పెండెన్సీ తగ్గించడానికి వేగవంతమైన విచారణలు, పారదర్శక విధానం అత్యంత కీలకం" అని ఆయన పేర్కొన్నారు. కోర్టు ప్రాంగణం, రికార్డు నిర్వహణ, డిజిటల్ సర్వీసుల అమలు, ఫైల్ మూవ్‌మెంట్ సిస్టమ్‌పై కూడా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సహాయకంగా ఉండే విధంగా కోర్టు సిబ్బంది మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర కోర్టు న్యాయమూర్తి దీప్తి వేముల మాట్లాడుతూ న్యాయాన్ని ప్రజలకు మరింత చేరువగా ఉండేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండ్స్ తోట వెంకన్న, మల్లేశ్వరరావు సురేంద్రమణి, సుజాత, దివి, వినయ్, ఉపేందర్, పవన్కల్యాణ్, శ్రావణి, వందన, నాగమణి, న్యాయవాదులు, న్యాయసిబ్బంది, పరిపాలనా అధికారులు పాల్గొన్నారు.




# వంగాలకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి

**మధిర నవంబర్ 25 ప్రభాతవార్త :**




మధిర సర్కిల్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వంగాల నాగేశ్వర రావు కు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు. మంగళవారం మధిర రూరల్ సీఐ డి మధు ఆయనను అభినందించారు. ఈయనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించడం తో మధిర విధుల నుండి రిలీవయ్యారు. త్వరలోనే భద్రాద్రి జిల్లాలో రిపోర్టు చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈయనను మధిర పట్టణ రూరల్ సర్కిల్ పరిధిలోని సహచర సిబ్బంది అధికారులు అభినందించారు.

# నేడు మధిరకు రానున్న మంత్రి పొంగులేటి

**మధిర నవంబర్ 25 ప్రభాతవార్త :**



రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం మధిర కు రానున్నారు. ఉ.11 గం.లకు మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కూతురు రమ్యకృష్ణారెడ్డి వివాహానికి హాజరుకానున్నారు. అనంతరం జిలుగుమాడు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌తో మండుతున్న రాజకీయ వేడి..

**- గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై పార్టీల కసరత్తు వేగం**

**ముదిగొండ ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ముదిగొండ మండల గ్రామాల్లో రాజకీయ వేడి పెరిగింది. రెండో విడతలో సర్పంచ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీల్లో అభ్యర్థుల ఎంపికపై హోరాహోరీ చర్చలు సాగుతున్నాయి. గ్రామస్థాయి పార్టీ గ్రామ శాఖాధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు ప్రారంభమయ్యాయి. గ్రామానికి ఉత్తమ నాయకత్వం అందించగలిగిన వారు, పార్టీ కోసం కష్టపడిన వారు ఎవరో గుర్తించి సర్పంచ్ అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతలు కసరత్తు చేస్తున్నారు. ప్రత్యేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలో అభ్యర్థుల ఎంపికకు కఠినమైన సమీకరణలు నడుస్తున్నాయి. గ్రామ అభివృద్ధికి కట్టుబడి, ప్రజల్లో మంచి పేరు ఉన్న వారిని బరిలోకి దింపాలని రెండు పార్టీలూ తీవ్రంగా చర్చిస్తున్నాయి. కొన్నిచోట్ల ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములే సర్పంచ్ పదవికి ఆసక్తి చూపడం కూడా రాజకీయ వాతావరణాన్ని మరింత ఉత్కంఠభరితం చేస్తోంది. నేటి నుండి పార్టీలు తుది నిర్ణయాల దిశగా ముందుకు సాగుతుండగా, గ్రామాల్లో సర్పంచ్ రేస్ హాట్‌టాపిక్‌గా మారింది.

# భద్రాద్రిలో మ్రోగిన స్థానిక ఎన్నికల నగారా



- పదేండ్ల నిరీక్షణకు మోక్షం
- 20 వార్డుల్లో 10 నాన్ రిజర్వుడ్, 10 ఎస్టి రిజర్వుడుగా కేటాయింపు
- మొదటి విడతలోనే ఎన్నికలు
- నవంబర్ 27న నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
- డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహణ
- ఆశావాహుల్లో పెరిగిన ఉత్కంఠ

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**

పదేండ్ల వేదనకు తెర పడింది..! అధికారుల పాలన కాకుండా స్వతంత్ర పాలన ద్వారా అభివృద్ధి చేసుకునేందుకు మార్గం సుగుమం అయ్యింది....! ఎట్టకేలకు ఈ యేడు భద్రాచలంలో సైతం స్థానిక ఎన్నికల సందడి వాతావరణం ముంచుకొచ్చింది...! ఆశావాహుల ఆనందానికి అవధులు లేవు...! తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ పాలనలో ఈ అవకాశం రావడంతో హర్షాతిరేకాలు వ్యక్తపరుస్తున్నారు...! వివరాలలోకి వెళితే...

గత 11 ఏళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలకు నోచుకోని భద్రాచలం ప్రాంతంలో ఈసారి స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్లో పేర్కొంది. ఈ ఎన్నికలు మూడు విడతలుగా జరగనుండగా మొదటి విడతలోనే భద్రాచలంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో డిసెంబర్ 11వ తేదీన ఎన్నికలు జరగనుండగా... నవంబర్ 27వ తేదీ నుంచి ఆశావాహుల నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కానుంది. నవంబర్ 29 సాయంత్రం ఐదు గంటలకు ఈ ప్రక్రియ ముగియనుంది. సమకూరిన నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పరిశీలించి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను డిసెంబర్ 3వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు విడుదల చేయనున్నారు. చివరి ప్రక్రియైన ఎన్నికల పోలింగ్ ను డిసెంబర్ 11వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరగనుండగా... అదేరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుంది. ఓట్ల లెక్కింపు అనంతరం గెలిచిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు.

ఇదిలా ఉండగా పోటీ చేసేందుకు సర్పంచ్ అభ్యర్థి కొరకు ఎస్టీ ( అన్ రిజర్వుడ్ ) కేటాయించగా... 20 వార్డులకు గాను ఎస్టి ( ఉమెన్ రిజర్వుడు) 5, ఎస్టి ( ఎవరైన) 5, ఉమెన్ రిజర్వుడు ( ఏ సామాజికం వారైనా) 5, అన్ రిజర్వుడు ( ఏ సామాజికం వారైన, ఎవరైన ) 5 లుగా కేటాయించారు. ఎన్నికలు నిర్వహించేందుకు మొత్తం 60 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయనున్నారు.

ఎట్టకేలకు ఈసారి భద్రాచలంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతుండడంతో ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పోటీ చేసేందుకు ఉన్నత పార్టీలో అవకాశం కల్పించేందుకు ప్రధాన రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షి ణలు ప్రారంభించారు. మరికొందరు ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచి తీరుతామని ధీమా సైతం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈసారి భద్రాచలంలో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొనడంతో పట్టణ వ్యాప్తంగా హర్షతీరేఖాలు వ్యక్తం అవుతున్నాయి.

# ఏంసూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసిపి వసుంధర..

**సత్తుపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త :**

సత్తుపల్లి ఏసిపివసుంధర యాదవ్, ఐపీఎస్, వేంసూర్ పోలీస్ స్టేషన్ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కల్లూరు ఏసీపీగా వసుంధర యాదవ్ ఐపిఎస్ జాయిన్ అయినా తరువాత తొలిసారిగా సబ్ డివిజన్ లోని ఏంసూరు పోలీస్ స్టేషన్ ను తొలిసారిగా ఆమె తనిఖీ చేసిస్టేషన్ లోని రికార్డులన్నింటినీ సమీక్షి ంచి సంతృప్తి వ్యక్తంచేశారు. స్టేషన్లోని సిబ్బందికి శాంతి భద్రతల విషయం గురించి నమోదైన కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, సీసీ కెమెరాలు విషయంలో గ్రామస్తుల లకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాల గురించి వ సుందర యాదవ్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వివిధ కేసులు విషయంలో పట్టుబడి స్టేషన్లోస్వాధీనం చేసుకున్న వాహనాలను ఆమె తనిఖీ చేశారు. పెండింగ్లో ఉన్న ఎఫ్ఐఆర్లను పరిశీలించి, చురుకైన పోలీసు సేవలు అందించాలని, రౌడీషీటర్లు హిస్టరీషీటర్లపై నిఘా ఉంచాలని సిబ్బందికి ఏసిపి సూచించారు .సమర్థవంతమైన క్షేత్ర పర్యవేక్షణ కోసం కానిస్టేబుళ్లను విలేజ్ పోలీస్ ఆఫీసర్లుగా నియమించాలని స్టేషన్ ఎస్ఐ కవిత ను



ఆమెఆదేశించారు.స్థానిక నిఘాను బలోపేతం చేయడానికి సిసిటివి కెమెరాల ఏర్పాటుపై సమాజంలో అవగాహనకార్యక్రమాలుప్రారంభించాలని ఏసీపీ వసుంధర యాదవ్ సిబ్బందిని ఆదేశించారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరగా రికవరీ చేయాలని ఆమె కోరారు. స్టేషన్ పరిధిలోచోరీకి గురైన 56 ఫోన్లు లలో ఇప్పటివరకు 30 ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని ఎస్ఐ కవిత ఏసిపికి వివరించారు. అనంతరం ఏసిపి ధాన్యం చెక్పోస్ట్ను సందర్శించి, పోలీసులు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎసిపి వెంటరూరల్ సీఐ ముత్త లింగం, ఎస్సై కవిత సిబ్బంది ఉన్నారు.

# గుడి స్థలం ఎవరిది....?

- గుడిని కూల్చే ప్రయత్నాలు మానుకోవాలి...
- వ్యాపారం పేరిట పర్యావరణంపై వేటు...
- మమ్మల్ని రోడ్డున పడేయకండి..
- మా మనోభావాలు దెబ్బతీస్తే ఎంత వరకైనా వెళ్తాము...

**కొత్తగూడెం టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త:**



కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో గల గణపతి దేవాలయం సుమారు గత నలభై సంవత్సరాలుగా ప్రతి వినాయక చవితికి నిత్యం పూజలు జరుపుకుంటూ భక్తులచే పూజింపబడే గణపతి ఆలయ ప్రాంగణాన్ని కూల్చివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కొందరు భక్తులు మంగళవారం ఉదయం ఆలయం ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ... కొత్తగూడెం బస్టాండ్ ప్రాంగణం మూలమలుపు వద్ద గల ఖాళీ స్థలంలో గత 40 ఏళ్ల క్రితం వినాయక చవితి సందర్భంగా విగ్రహ ప్రతిష్ట జరిగి అప్పటినుండి నిత్యం ఉత్సవాలు జరుపుకునే దేవాలయ ప్రాంగణంలో కొంత భాగాన్ని వ్యాపారస్తులకు కట్టబెట్టాలని ఆర్టీసీ యాజమాన్యం చేసే ప్రయత్నాలను అడ్డుకొని తీరుతామని తెలిపారు. ఈ విషయంలో విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలను



సంప్రదించామని వారి సహకారంతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమానికి సిద్ధమైనట్లు తెలిపారు. అసలు గుడి ప్రాంగణం ఆర్టీసీకి చెందింది కాదని సింగరేణి సంస్థకు చెందిందని అందుకు నిదర్శనంగా కుడి ప్రాంగణంలో సింగరేణి సంస్థకు చెందిన సరిహద్దు రాయినీ చూస్తే ఎవరికైనా అర్థమవుతుందని తెలిపారు. నూతనంగా టెండర్ పొందిన వ్యాపారస్తులు ఆర్టీసీ ప్రాంగణంలో కొన్ని సంవత్సరాల క్రితం పర్యావరణ సమతుల్యత కోసం ఏర్పాటుచేసిన వృక్షాలు నరికి వేసినప్పుడు పట్టించుకోని ఆర్టీసీ యాజమాన్యం ఇప్పుడు దేవాలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని వ్యాపారస్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని అలాంటి ప్రయత్నాలను కచ్చితంగా అడ్డుకొని తీరుతామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ వివాదం రాజకీయ నాయకుల దృష్టికి చేరుకోవడంతో గుడి స్థలం సింగరేణి సంబంధించిందా ఆర్టీసీకి చెందిందా అన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అప్పటివరకు కొంత సమన్వయంతో ఉండాలని భక్తులకు సూచించడంతో వివాదం సద్దుమణిగింది. ఒక హోటల్ చెందిన యజమాని తన పార్కింగ్ ప్లేస్ కోసము మా పొట్టని కొడుతున్నాడని ఆలయ కమిటీ సభ్యులు ఆరోపణ చేస్తున్నారు.

## - మమ్మల్ని రోడ్డున పడేయకండి

ఓ హోటల్ యజమాని ఏడాదితో తన లీజు పూర్తి కానుండడంతో అధికారులకు మాయమాటలు చెప్పి ఆలయం వెనుకలు ఉన్న స్థలాన్ని పార్కింగ్ కోసం వినియోగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇన్నేళ్లుగా చిన్నచితక వ్యాపారాలు చేస్తున్న తమకు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన చేరుతున్నారు. నిబంధనల ప్రకారం ఆర్టిసి కాంప్లెక్స్ లో ఒకే రకమైన షాపులు, వ్యాపారాలు నిర్వహించుకునే వీలు ఉండదు అయితే సదురు హోటల్ యజమాని మూడు షాపులను తన అధీనంలో చేర్చుకొని అన్నిటినీ కలిపి హోటల్ ఏర్పాటు చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి చర్యలను మానుకోవాలని వారు కోరుతున్నారు. ఐతే అన్ని షాపులకు ఒక రూల్.. కేవలం ఈ ఒక్క హోటల్ కి మరో రూల్ నా అంటూ పలు షాపుల వారు ప్రశ్నిస్తున్నారు.

## - ఆలయాన్ని కూల్చివేస్తే చూస్తూ ఊరుకోము: బైరెడ్డి



ఎన్నో ఏళ్లుగా వరసిద్ధి వినాయకుడిని కొలువు దీర్చి పూజలు చేసుకుంటున్న ఆలయాన్ని కూల్చివేయాలని చూస్తే ఊరుకునేది లేదంటూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మా మనోభావాలు దెబ్బతినిలా ఎవరు ప్రయత్నించినా సహించేది లేదు.

## - గుడి వెనకాల ఖాళీ స్థలం ఆర్టీసీకి చెందిందే: ఆర్టీసీ డిఎం రాజ్యలక్ష్మి

ఈ వివాదం పై కొత్తగూడెం ఆర్టీసీ డిఎం రాజ్యలక్ష్మి ని వివరణ కోరగా... కొత్తగూడెం బస్టాండ్ మూలమలుపు వద్ద ఉన్న గణపతి దేవాలయాన్ని కూల్చివేసే ఆలోచన ఆర్టీసీకి లేదని అలాంటి ఆరోపణలపై భక్తులు ఆందోళన చెందిన వద్దని తెలిపారు. గుడి పేరుతో గుడి వెనకాల ఉన్న ఆర్టీసీ చెందిన ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి చేసే ప్రయత్నాలు సహించబోమని హెచ్చరించారు. కొత్తగూడెం బస్టాండ్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసే క్రమంలో 1975 వ సంవత్సరంలో రికార్డెడ్ గా ఆర్టీసీకి 8 .1/2 ఎకరాల స్థలం వచ్చిందని అప్పటి రికార్డుల ప్రకారమే ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మాణం చేపట్టిందని అప్పటినుండి టెండర్ ప్రక్రియ ద్వారా వ్యాపారస్తులకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఎప్పటిలాగానే ఆర్టీసీ సంస్థ గత మూడు నెలల క్రితం షాపింగ్ కాంప్లెక్స్ లకు నూతన టెండర్లు ఆహ్వానించిందని అందులో భాగంగానే ఆర్టీసీకి చెందిన ఖాళీ స్థలాలను సైతం టెండర్లో పెట్టామని వాటిని దక్కించుకున్న వ్యాపారస్తులకు అప్పగించాలని తెలిపారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:






ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ తొండపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది వి. రఘునాథ్ సమావేశంలో పాల్గొని ఖమ్మం బార్ ను ఉద్దేశించి మాట్లాడుతూ బార్ కౌన్సిల్ అన్ని సమయాల్లో న్యాయవాదుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని, యువ న్యాయవాదులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం, హెల్త్ కేర్ బెనిఫిట్స్ కోసం, న్యాయవాదుల రక్షణ చట్టం కోసం ముందు ఉండి పని చేయల్సిన అవసరం ఉందని అన్నారు, కాబట్టి రాబోయే ఎన్నికల్లో న్యాయవాదుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న బార్ కౌన్సిల్ మెంబర్ లను ఎన్నుకోవాలి అని పిలుపునిచ్చారు , రాబోయే ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బార్ కౌన్సిల్ మెంబర్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ మొట్టమొదటగా చేసే పని న్యాయవాదుల రక్షణ చట్టం వచ్చే వరకు వెనకడుగు వేయకుండా పోరాడుతుంది అన్నారు, బార్ మరియు బెంచ్ మధ్య గల సంబంధాన్ని ఆరోగ్యకరంగా ఉండే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు, అదేవిధంగా మహిళా న్యాయవాదులకు బార్ కౌన్సిల్ లో తగిన స్థానం కల్పించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు, న్యాయవాదుల సంక్షేమ నిధి అవసరాలు, పరిస్థితుల్ని బట్టి ముందుగానే తీసుకునే వెసులుబాటు కల్పించడానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు, హెల్త్ కేర్ బెనిఫిట్స్ కూడా సకాలంలో అందేలా మరియు హెల్త్ కేర్ ఫండ్ ను ఇప్పుడు ఉన్న దాని కన్నా పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, ఈ సమావేశానికి మీ హృదయ పూర్వక ఆహ్వానం నాకు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి అవసరమైన శక్తిని పెంచుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీనియర్ న్యాయవాదులు గద్దల దిలీప్, విప్లవ కుమార్, తిరుమల్ రావు, ఖాదర్బాషా , శి .పట్టాభి ,ఒరుగంటి శేషగిరిరావు ,మహిళా న్యాయవాదులు శిరీషా, దేవరకొండ కల్యాణి, యువ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మాకు న్యాయం చేయండి

**- విలేకర్ల సమావేశంలో బాధితుడు పావులూరి వెంకటేశ్వర్లు**

ఖమ్మం, నవంబర్ 25, ప్రభాతవార్త :




ఖమ్మం నగరం మధురానగర్ 3వ లైన్లో ఎన్ఎస్పి కాలవకట్టపై మండే వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఎన్ఎస్పి స్థలాన్ని ఆక్రమించి డాక్యుమెంట్లు, ఫ్లాట్ నెంబర్ లేకుండా ఇండ్లు నిర్మించి విక్రయించేందుకు నమ్మించి 14 లక్షలు మోసం చేశారని పావులూరి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2005 లో 150 గజాల స్థలాన్ని , ఇంటి నెంబర్ పేరుతో 1032 గజాలు కుటుంబ సభ్యుల పేరుతో ఆక్రమించి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, ఇండ్లు కట్టించి అమ్మకానికి పెట్టి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగానే సర్వేనెంబర్ 412లో 168.81 గజాల స్థలంలో రెండు గదులు ఇల్లు నిర్మించి తన భార్య పేరుతో 2013లో 14 లక్షలకు అమ్మాడని వాపోయారు. ఎన్ఎస్పి అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారని అందులో నేను కొనుగోలు చేసిన ఇల్లు కూడా కూల్చివేసారని తెలిపారు. ఇట్టి విషయంపై మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇటువంటి మోసాలను ప్రజలు గమనించి ఎవ్వరూ కూడా ఇంటి స్థలాలు, ఇండ్లను కొనుగోలు చేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్ఎస్పి, మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్.. ఎన్ఎస్పి భూముల్లో అక్రమ నిర్మాణాలు, విక్రయాలపై విచారణచేసి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో జాలాది రవికుమార్ పాల్గొన్నారు.

## పటేల్ స్ఫూర్తిని విస్మరించారు

**- మీడియా విలేకరుల సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**

ఖమ్మం, నవంబర్ 25, ప్రభాతవార్త:



దేశాన్ని ఏకం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన "యూనిటీ ఆఫ్ మార్చ్ (ఐక్యతా పరుగు) కార్యక్రమానికి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మొహం చాటేయడం వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఖమ్మం బిజెపి జిల్లా కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక పార్టీ కార్యక్రమం కాదని, దేశవ్యాప్తంగా పార్టీలకతీతంగా జరుగుతున్న జాతీయ కార్యక్రమమని గుర్తుచేశారు."జిల్లాలో మంత్రులు, అధికార యంత్రాంగం ఉండి కూడా యూనిటీ ఆఫ్ మార్చ్‌కు రాకపోవడం ఆశ్చర్యాన్ని, ఆవేదనను కలిగిస్తోంది. మజ్లిస్ పార్టీకి భయపడి, ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ నేతలు పటేల్ గొప్పతనాన్ని గుర్తించడం లేదు," అని పొంగులేటి విమర్శించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ప్రభుత్వం ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. బీసీ జనాభా ఎక్కువగా ఉన్న చోట్ల కూడా ఒక్క సర్పంచ్ స్థానం కేటాయించకపోవడం దారుణమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు ఇవి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్, సుదర్శన్ మిశ్రా, నున్న రవికుమార్, సైదేశ్వరరావు, వీరెల్లి రాజేష్, నెల్లూరి బెనర్జీ, సురేందర్ రెడ్డి, వీరంరాజు, రజినీ రెడ్డి, దొడ్డా అరుణ, మనీ, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణలో పురుషుల బాగస్వామ్యం ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.రామారావు**

**- వ్యాసెక్టమి అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవంపై అవగాహన సమావేశం**

ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 25(ప్రభాతవార్త):



కుటుంబ నియంత్రణ లో పురుషుల బాగస్వామ్యం తప్పనిసరిగా కలిగి ఉండాలనిజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు అన్నారు. మంగళవారం స్థానిక ఐ సి డి యస్ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బందికి వ్యాసెక్టమి అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిఖారి ముఖ్య అధితిగా పాల్గొని మాట్లాడుతూ...జిల్లాలో ఉన్న వైద్య సిబ్బంది కి ఈ నె 21 నుండి డిసెంబర్ 04 పక్షం రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కుటుంబ సంక్షేమ, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే పురుషుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఆరోగ్యకరమైన సంతోషకరమైన కుటుంబం, పురుషుల భాగస్వామ్యంతోనే ఈ కల నిజం అవుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు. పురుషులకు కోత, కుట్టు లేని వ్యాసెక్టమి ( ఎన్ ఎస్ వి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సులువైనది, సురక్షి తమైనది. భర్తగా ఇది పురుషుల బాధ్యత, కేవలం ఐదు నిమిషాలలో ఈ ఆపరేషన్ చేయబడుతుంది. అపోహలు వీడండి. ఈ ఆపరేషన్ వలన శరీర పటుత్వానికి గాని దాంపత్య జీవితానికి గాని ఎలాంటి ఆంటంకం రాదు. కుటుంబ నియంత్రణ సేవలు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలోఉచితంగా కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహిస్తామని, మహిళలకు చేసే ట్యూబెక్టమి ఆపరేషన్ కన్నా పురుషులకు చేసే వాసెక్టమి ఆపరేషన్ చాలా సులువైనది, మెరుగైనది, కోత, కుట్టు లేనిది, ట్యూబెక్టమి వల్ల మహిళలకు కోత పెట్టాలి, కుట్లు వేయాలి, నొప్పి వుంటుంది, రిస్క్ ఉంటుంది, అనేస్తీషియా ఇవ్వాల్సి ఉంటుంది, 7నుంచి 10 రోజుల వరకు పూర్తి రెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది, కాబట్టి మహిళల బాధ, ఫీజికల్ బర్డెన్ తగ్గించడంలో వాసెక్టమి మంచి ఎంపిక కాబట్టి పురుషుల భాగస్వామ్యం పెంచాలని, ఫ్యామిలీ ప్లానింగ్ బాధ్యతను భార్య భర్తలిద్దరు సమానంగా పంచుకోవాలని, ఎన్ ఎస్ వి అనేది సురక్షి తమైన, సులభమైన, తక్కువ నొప్పితో కూడిన, దీర్ఘకాలిక సురక్షి తమైనది, పురుషుల సామర్ధంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదుకాబట్టి పురుషుల భాగస్వామ్యన్ని పెంచే విధంగా వారికి పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. బి. చందు నాయక్, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్ తదితరులు

## డిసిసి అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించడం పట్ల హర్షం

**- భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు**

**- తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు**

ఖమ్మం, నవంబర్ 25, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి అడుగు అభినందనీయమని, ఖమ్మం డిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గానికి చెందిన నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించడం బీసీ వర్గాలకు గర్వకారణం అని, ముఖ్యంగా బీసీ వర్గాలకు రాజకీయ నాయకత్వంలో గౌరవప్రదమైన స్థానాలు కల్పించడం, భాగస్వామ్యం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... బీసీ వర్గాల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దూరదృష్టితో ఎన్ని అవాంతరాలేర్పడినప్పటికీ బీసీలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కల్పించడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, బీసీ జెఏసి చీఫ్ అడ్వైజర్ చేకూరి చైతన్య, బీసీ నాయకులు యాదాల నాగేశ్వరావు, నంద్యాల నరసింహరావు, నరేందర్, శ్రీపతి రామనాథం, సూత్రపు రాంబాబు, మండల రాకేష్, రావులపాటి శ్రీనివాస రావు, సూత్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- మణుగూరు ఏరియాలో జేఏసీ నిరసన ఆందోళన**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అఖిల పక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్ లపై నల్ల బ్యాడ్జీలు ధరించి నాలుగు లేబర్ కోడ్ ప్రతులు కాల్చివేతతో కూడిన నిరసన ఆందోళన నిర్వహించారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ అనేక త్యాగాలు, ఆందోళనలు, పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని దీనిని కార్మిక వర్గం కలిసి కట్టుగా తిప్పి కొట్టాలన్నారు. ఏరియా జేఏసీ కార్మిక సంఘాల నాయకులతో కలిసి అన్ని గనులు డిపార్ట్ మెంట్ ల పై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కొత్త కోడ్ లతో కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే ప్రమాదం ఉందని, కొత్త కోడ్ చట్టాలు కార్మికులకు మరణ శాసనాలుగా ఉన్నాయని వాటిని తక్షణమే వెనక్కి తీసుకొని పాత 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. దేశ సంపద సృష్టి కర్తలు కార్మికులేననీ వారిని విస్మరించి జాతి సంపదను బడా బాబుల సంస్థలకు



దోచి పెట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు..దేశ స్వాతంత్ర్య, తెలంగాణ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి నిరవధిక పోరాటాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 26 వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ లను కలిసి వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం ఉంటుందని అదే రోజు సాయంత్రం 04 గంటలకు జేఏసీ కార్మిక సంఘాలు కలిసి మణుగూరు జి యం ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జరిగే ఈ నిరసన పోరాటంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా జే ఏసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు




# ర్యాంపులో రగడ

**- సొసైటీ సభ్యులు, గ్రామస్తుల తోపులాట**

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, నవంబర్ 25:**



ఇసుక ర్యాంపులో తమకు కూడా పని కల్పించాలి అంటూ ర్యాంపు వైపుకు వచ్చిన అన్నారం గ్రామస్తులకు సొసైటీ సభ్యులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో అన్నారం ఇసుక సొసైటీ నుంచి బయటకు వస్తున్న లారీలను గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ర్యాంపు వద్ద చిన్నపాటి ఉద్రిక్త చోటుచేసుకుంది. అన్నారం పేరు మీద వచ్చిన ర్యాంపును వేరే సొసైటీకి ఇచ్చారని, రెండు రోజులు పని సొసైటీ వారు, రెండు రోజులు గ్రామస్తులు పని చేసుకోవటానికి వీలు కల్పించాలి అని గ్రామస్తులు డిమాండ్ చేసిన నేపథ్యంలో ఇరు వర్గాలకు మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. అన్నారం ఇసుక ర్యాంపును గ్రామ సభ్యులు తాత్కాలికంగా నిలుపుదల చేశారు. గత మూడు సంవత్సరాలుగా తామే ర్యాంపు పనులు నిర్వహిస్తున్నామని ఒక వర్గం చెబుతుండగా, తమకు కూడా ఉపాధి కల్పించాలంటూ మరో సొసైటీ సభ్యులు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న మణుగూరు పోలీస్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చి సమస్యను టి జి ఎం డి సి పిఓ దృష్టి కి తీసుకువెళ్లి ఆందోళన కారులను శాంతింప చేసి ఘటన స్థలం నుంచి పంపించి వేశారు .



# ప్రతి మహిళ అభివృద్ధి యాత్రలో భాగస్వామి కావాలి

**- వడ్డీ లేని రుణాలు మహిళలకు ఆర్థిక భరోసా**

**- మణుగూరులో మహిళలకు వడ్డీ లేని రుణాలు చెక్కులు అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25:**





ప్రతి మహిళ అభివృద్ధి యాత్రలో భాగస్వామి కావాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు పినపాక నియోజకవర్గంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డీ ఆ ర్ డీఏ) ఆధ్వర్యంలో మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం జరుగుతుందని, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడం, గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడం అనే లక్ష్యాలతో ఈ రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాలు మహిళలకు నిజమైన ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, గ్రామస్థాయి అభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. మహిళా గ్రూపులు బలపడితే కుటుంబాలు బలపడతాయి కుటుంబాలు బలపడితే గ్రామాలు అభివృద్ధి చెందుతయాని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం రూ. 2,66,00,000 విలువగల చెక్కులను 2945 మహిళా సంఘాలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విద్య చందన, ఎంపీవో వెంకటేశ్వరరావు, పీ ఆర్డీఏ బాబు, సీపీవో విజయలక్ష్మి, ఏఎంఎస్ మోనిక , ఏడు మండలాల ఏ పీఎంలు, ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు,పినపాక నియోజకవర్గం యూత్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, కాటబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే ప్రధాన ధ్యేయం

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25:** అభివృద్దే ప్రధాన ధ్యేయం అని, పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో దృఢమైన ముందడుగు వేసిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం వాసవి నగర్ నందు గల గిరిజన భవన్ అభివృద్ధి పనులకు 35 లక్షల రూపాయల వ్యయంతో అధునాతన కిచెన్, విశాలమైన డైనింగ్ షెడ్, సీలింగ్ నిర్మాణ పనులకుగాను శంకు స్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ అభివృద్ధి యాత్రలో మరో కీలకమైన మైలురాయి నమోదైందని అన్నారు. ప్రజల అవసరాలను ముందుంచుకుని, గిరిజన సమాజ అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు. మణుగూరు గిరిజన భవన్‌లో అత్యంత అవసరమైన వసతి సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం



సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు , ఏంఈవో స్వర్ణ జ్యోతి గారు,ఐ టీ డీ ఏ ఏ ఈ ఐవీఎన్ ప్రసాద్, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు , మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, అధ్యక్షులు రాంబాబు , తదితరులు పాల్గొన్నారు.

# అజోల్లా వినియోగంపై అవగాహన

**మణుగూరు, ప్రభుతావార్త, నవంబర్ 25:** మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి మంగళవారం అజోల్లా వినియోగంపై అవగాహన ప్రయోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సహాయ వ్యవసాయ



సంచాలకులు బీ. తాతారావు, వ్యవసాయ విస్తరణ అధికారి కె. లక్ష్మణరావు పాల్గొని రైతు బానోతు కోటేశ్వరరావు వరి పొలంలో అజోల్లా విడవడం తో పాటు అజోల్లా వాతావరణ నైట్రోజన్‌ను తనలో గ్రహించే సామర్థం కలిగిన జీవ మొక్కగా ఉండి, వరి సాగులో నైట్రోజన్ ఎరువుల వాడకాన్ని 25-30 తగ్గిస్తుందని ,అలాగే పొలంలో పరుచుకోవడం వలన కలుపు మొక్కల వ్యాప్తి తగ్గి, వరి దిగుబడి 10-15 పెరుగుతుందని. మట్టి జీవపదార్థం పెరిగి స్థిరమైన పర్యావరణానికి ఇది ఎంతో దోహదం చేస్తుందని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలను పాటిస్తూ మండలంలో అజోల్లా వినియోగాన్ని ప్రోత్సహించి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించడం మా ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కొండ్రు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారులతో మంత్రి తుమ్మల వీడియో కాన్ఫరెన్స్

**మణుగూరు, ప్రభుతావార్త, నవంబర్ 25:** మణుగూరులో రైతు వేదికలో వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నూతన విత్తన చట్టం పై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా ప్రస్తుత వ్యవసాయ సాగు పరిస్థితులకు అనుగుణంగా భారత ప్రభుత్వం నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా ప్రతిపాదించడం జరిగింది. ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా నాణ్యమైన విత్తనాలు మరియు



నర్సరీ మొక్కలు యొక్క నాణ్యతను సరైన విధంగా నియంత్రించాలని ఉద్దేశంతో ముఖ్యంగా రైతులకి నాణ్యమైన విత్తనాలను పెద్ద ఎత్తున అందించాలనే కారణాలతో, మరియు నాణ్యత లోపం, నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టాలని, విత్తనాల దిగుమతిని కూడా సరళీకరించడానికి మరియు రైతు హక్కులని పూర్తిగా పరిరక్షించాలని ఉద్దేశ్యంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బి.తాతా రావు, ఏవోలు, ఏఈవోలు తదితరులు

## దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి

**- మాజీ ఎమ్మెల్యే**

ఇల్లందు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త:





బానోత్ హరిప్రియ నాయక్ తెలంగాణ చరిత్ర మలిచిన రోజు నవంబర్ 29 వ రోజు అని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు భారత రాష్ట్ర సమితి ఇంచార్ బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు ఈ మేరకు మంగళవారం ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయం నందు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఇంఛార్జ్ శలె బానోత్ హరిప్రియ నాయక్ గారు ఇల్లందు నియోజకవర్గ ముఖ్య నాయకులతో నవంబర్ 29 దీక్షా దివస్ సందర్భాన్ని పురస్కరించుకొని సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసి దీక్షా దివస్ కార్యక్రమా ప్రణాళికను పార్టీ శ్రేణులకు వివరించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. తెలంగాణ చరిత్రలో మైలురాయిగా, రాష్ట్ర సాధనలో పవిత్ర దినంగా నిలిచిన రోజు నవంబర్ 29 అని భారత రాష్ట్ర సమితి అధినేత తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ తెలంగాణ వచ్చుడోకెసిఆర్ సచ్చుడువి అనే నినాదంతో చేపట్టిన ఈ దీక్ష దేశ రాజకీయాలను కదిలించిందని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగానికైనా వెనుకాడకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి మనం తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ భావి భారత తెలంగాణ పౌరులకు తెలంగాణ రాష్ట్రాన్ని బహుమతిగా అందించి తెలంగాణ ప్రజల చేతిలో ఉంచారని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ బిడ్డలుగా మన అందరి మీద ఉందని అటువంటి రోజును మనందరం ఎంతో ఘనంగా జరుపుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు... ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ నాయకులు 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శీను, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, గార్ల మండల అధ్యక్షుడు గంగావతు లక్ష్మణ్ నాయక్, కామేపల్లి మాజీ మండల అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు, తెలంగాణ ఉద్యమ నాయకులు లకావత్ దేవిలాల్ నాయక్, బయ్యారం మండల శితిదిళీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, కామేపల్లి మండల నాయకులు మల్లంపాటి శ్రీనివాస్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బర్మావత్ లాల్ సింగ్, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ దాసం ప్రమోద్, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక,ఇల్లందు మండల శితిదిళీ వైస్ చైర్మన్ బండారి శీను, గార్ల మండలం రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పోనుగంటి రాధాకృష్ణ,మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి,రమేష్, సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ,పింకీ లోదు, రెహానా, 2వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి, 6వార్డు మాజీ కౌన్సిలర్.తోట లలిత శారద, 24 వార్డు మాజీ కౌన్సిలర్ వంగుడోత్ తార, మాజీ కో ఆప్షన్ సభ్యులు గాజీ, మసూద్ రబ్, సోషల్ మీడియా మరియు యువజన నాయకులు గిన్నారపు రాజేష్ సాత్తాల హరికృష్ణ, భూకే సురేష్, నీలం రాజశేఖర్, ఇల్లందు పట్టణ నాయకులు పాబోలు కిరణ్, సామల రవితేజ,వార రమేష్, కందుల రఘువీర్ రెడ్డి,లాలు,నూతనకి వీరభద్రం, బాసాని రాములు, కోద్రు రవికాంత్, నెమలి నిఖిల్, ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు డేరంగుల పోషము, పుదూరి లక్ష్మీనారాయణ, గుడిబండ్ల శ్యామ్, విజయ్ తాళ్లపల్లి, గరికపాటి సంజీవరావు, గండమళ్ళ రామకృష్ణ, జాటోత్ శీను, సయ్యద్ బాబా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బానోత్ కిషన్ నాయక్ బానోత్ రామా నాయక్, భారత రవి కుమార్,బానోత్ నాగేందర్, బానోత్ రవీందర్, మూడు వాసు,బయ్యారం మండల సీనియర్ నాయకులు ఏనుగుల ఐలయ్య, మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, మాజీ ఎంపిటిసి వజ్జ భద్రయ్య, మాజీ సర్పంచ్ వంకుడోత్ జగన్, మండల సీనియర్ నాయకులు మేకల ఉప్పలయ్య,అల్లం వెంకన్న ,మండల నాయకులు జవాజి ప్రవీణ్, వర్రె యాక్ పాషా, రాసమల్ల వికాస్, బైగల్ల వీరబాబు, కట్ల మహేష్,బానోత్ వీరన్న,గుగులోత్ మహేష్,నక్క వెంకన్న.సేరంశెట్టి సాంబయ్య,కొమ్ముగూడెం మాజీ సర్పంచ్ సూర్నబాక రామయ్య , ముత్తరగడ్డ మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ , మామిడిగూడెం మాజీ సర్పంచ్ తాటి మోనిక , మండల నాయకులు మూడు హనుమా, నునావత్ లస్కర్, బానోతు మోతిలాల్, గుగులోతు సోమన్న, బానోత్ శంకర్, బానోతు మోతిలాల్, తాండ్ర నాగరాజు, రాంబాబు, సామ మోహన్ రెడ్డి, బట్టు శంకర్, గార్ల మండలం ఉపాధ్యక్షుడు బుడిగ మురళి, మాజీ సర్పంచులు, ధరావత్ సక్రు, బాదావత్ సక్రు, గార్ల మండల నాయకులు భూక్య బాలు, గుగులోత్ శంకర్, అందేడ్ల చౌదరి, రామకృష్ణ, అజ్మీర శీను, ఎండి సలీం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## లేబర్ కోడ్స్ రద్దుపై నిరసన

ఇల్లందు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త:



కార్మిక వ్యతిరేక పాసిస్ట్ మతతత్వ బిజెపి అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఇల్లందు ఏరియా వర్క్ షాప్ ఆవరణలో నల్ల బ్యాడ్జీలతో సింగరేణి ఉద్యోగులు నిరసనవ్యక్తం చేశారు.ఈ సందర్భంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు మొహమ్మద్ జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ భారత పారిశ్రామిక రంగాన్ని దేశ విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడి శక్తులను ఎదురు లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి 4 .చట్ట స్వభావం లేని కోడ్ లుగా మార్చడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ కుట్రకు వ్యతిరేకంగా సింగరేణి కార్మిక సంఘాలన్నీ తిరస్కరిస్తూ ఆందోళనలు సమ్మెలు చేసిన నిర్దయగా కార్మికులపై రుద్దడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాగే రేపు జరగబోయే జిల్లా కలెక్టర్లకు మెమొరండాలు సమర్పణ సాయంత్రం నాలుగు గంటలకు అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాన్ని పాల్గొనాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమాల్లో నజీర్ అహ్మద్ బ్రాంచ్ సెక్రటరీ ఏ ఐ టి యు సి మహబూబ్ ఐ ఎన్ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ. జక్కుల శీను ఫిట్ సెక్రెటరీ .మధు ఫిట్ సెక్రెటరీ. యుగంధర్. బట్టు రవి. జమీల్, జరీనా ,చంద్రకళ, రజిని శాంతి ,నవ్య, వంశీ సింగరేణి ఉద్యోగులు పాల్గొని నిరసనలు. కోడ్ ప్రతులను దగ్ధం చేశారు.

## రామాలయంలో దేవత మూర్తుల విగ్రహాల ఆవిష్కరణ

**- మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం**

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త నవంబర్ 25 :



ఇల్లందు పట్టణం లోని ఎనిమిదో వార్డు నందుగల శ్రీ సీతారామ ఆలయంలో సీతారామ లక్ష్మణ హనుమాన్ విగ్రహాల ప్రతిష్టాపన, గణపతి, దుర్గ మాత, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నందీశ్వర స్వామి విగ్రహాలను వేద పండితుల సమక్షంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడతరమా వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మీ, డిఎస్పి చంద్రబాను దంపతులు, మడతరమ వెంకట్ గౌడ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నద్దాన లో ఇల్లందు మండలం, పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ టీం సభ్యులు మామిడి శివ, కోటగిరి రాజు, మెరుగు భరత్, కంది సదానందం, మునాఫ్, రేఖ రవిశంకర్, స్వామి నాయక్, విక్కీ,గోపి



## అంతర పంటలపై రైతులు దృష్టి సారించాలి

**- మంత్రి తుమ్మల రైతు నేస్తం వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే**

ఇల్లెందు, నవంబర్ 25, ప్రభాతవార్త:





రైతులు అంతర పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. మండలంలోని రేపల్లెవాడ రైతు వేదికలో మంత్రి తుమ్మల వీడియో కాన్ఫరెన్స్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. ప్రభుత్వం సబ్సిడితో అందిచే నూతన అధిక దిగుబడి వరి వంగడాల పంపిణిని ప్రారంభించారు.వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా రైతుల వద్ద నుండి మంత్రి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ముసాయిదా విత్తనాల సిడ్స్ 2025, ముసాయిదా సీడ్స్ 1966 చట్టాల గురించి అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.కేంద్ర ముసాయిదా చట్టంలో రైతులకు ఉపయోగ పడేవి, రాష్ట ప్రభుత్వానికి ఉండే హక్కులపై రైతుల నుండి సలహాలు స్వీకరించారు. అనంతరంరేపల్లెవాడ మహిళ సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి సైదులు, కామేపల్లి సొసైటి చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, డిఏఓ బాబురావు, ఏఓ సతీష్, టెక్నికల్ ఏఓ రామకృష్ణ, బిటియం రేవతి, ఏఈఓ సందీప్, నాయకులు కాకటి భార్గవ్, పూనెం సురేందర్, ఫతే మహ్మద్, తాటి భిక్షం, పోటు రవి, బానోత్ శారద, పూనెం శ్రీ రాములు, బింగి కృష్ణ, మాజీ సర్పంచులు కల్తీ పద్మ, పాయం స్వాతి, నాయకులు గాలిపల్లి స్వరూప, ప్రసన్న కుమార్ యాదవ్, కోటి, తూర్పటి కనకయ్య, నాగుల్ మీరా, ముక్తి ముత్తయ్య, వరస భద్రం, వల్లాల రాజయ్య, మోడెం కోటయ్య, సట్ల శ్రీను, బానోత్ సోమ్లా, మహబత్తిని రమణ, కుర్ర శ్రీను, దొంతు వెంకన్న, ముక్తి సుర్యనారయణ, రైతులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షురాలీని కలిసిన ఇల్లందు కాంగ్రెస్ నాయకులు

ఇల్లందు, నవంబర్ 25, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి నూతన అధ్యకురాలు తోట దేవి ప్రసన్నను ఇల్లందు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, కిసాన్ ఖేత్ నేషనల్ కోఆర్డినేటర్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ అన్ని స్థానాల్లో గెలిపించి భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ సత్తా మరోక్కసారి తెలంగాణ రాష్టనికి తెలుసే విధంగా పార్టీ శ్రేణులు శక్నివచన లేకుండా కృషిచేయాలని డిసిసిఅధ్యక్షురాలు సూచించినట్లు వారు తెలిపారు.

## ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న మైనర్లు అరెస్ట్.



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

ఖమ్మం నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు మైనర్ యువకులను మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.మంగళవారం నగరంలోని రాపర్తి నగర్ లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు ముగ్గురు యువకులు ఒక మోటార్ సైకిల్ పై వస్తూ పోలీసుల చూసి పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఈ ముగ్గురు కలసి గత కొంతకాలంగా చెడు వ్యసనాలకు బానిసలై చదువు మానేసి స్నేహితుల వెంట తిరుగుతూ మోటార్ సైకిల్ దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు.. గత రెండు నెలల్లో ఖమ్మం రెండవ పట్టణ మరియు ఖానాపూర్ హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదు మోటర్ సైకిల్ దొంగతనాలు చేశారని తెలిపారు. వారి నుండి ఏడు లక్షల విలువచేసే ఐదు మోటర్ సైకిల్లు రికవరీ చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచినట్లు ఇన్స్పెక్టర్ వివరించారు.

## పంచాయితీ రేసులో పగడాల

దమ్మపేట రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త

:త్వరలో జరగనున్న పంచాయితీ ఎన్నికల్లో మేజర్ పంచాయతీ అయినా దమ్మపేట నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు పగడాల రాంబాబు సమయాత్త మవుతున్నారు. రిజర్వేషన్ కేటగిరీలో దమ్మపేట జనరల్ మహిళకు కేటాయించబడింది. దీనితో పగడాల తన సతీమణి ని పోటీలో పెట్టాలని యత్తిస్తున్నారు. గతంలో దమ్మపేట పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసిన పగడాల పంచాయితీ సర్పంచి పదవి కోసం పోటీ పడినప్పటికీ వార్డు మెంబర్ తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వార్డు మెంబర్ గా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి పంచాయతీ, ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. దమ్మపేట పంచాయితీ ఎన్నికల్లో మేజర్ ఓటర్లుగా ఆర్యవైశ్య, మున్నూరు కాపు, గౌడ ఓటర్లు ఉన్నారు. పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు న్యాయస్థానాలు అడ్డు కట్ట వేయడంతో పాత రిజర్వేషన్ ప్రకారమే ఎన్నికలు కొనసాగించి బీసీలకు పెద్దపీట వేస్తానని ప్రకటించడంతో మున్నూరు కాపు వర్గానికి చెందిన పగడాలకు మార్గం సుగుమం అయింది. తొలినుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయుడుగా కొనసాగుతున్న పగడాల ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో ఉన్న సాన్నిహిత్యం తో తనకు టికెట్ లభిస్తుందని ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న తుమ్మల వర్గం సైతం తనకు సహాయ సహకారాలు లభిస్తాయని ఆయన ఆశిస్తున్నారు. దమ్మపేటలో అన్ని వర్గాల వారితో అందరివాడిలాగా ఉన్న పగడాల రేసులో ఉంటే తమ పార్టీ సునాయాసంగా మండల కేంద్రమైన దమ్మపేటలో గెలుపు బాట ఎగురవేస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## పారిశుద్ధ్య లోపంతో... ప్రజలకు అనారోగ్యం

దమ్మపేట రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త

దమ్మపేటలో పారిశుద్ధ్య లోపంతో ప్రజల అనారోగ్యకి దారితీస్తుంది. పరిశుభ్రమైన త్రాగునీరు, సరైన పారిశుద్ధ్య వ్యవస్థలు, పరిశుభ్రమైన వాతావరణం లేకపోవడంతో గ్రామంలో వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. గ్రామంలో గడచిన పది రోజుల నుండి మంచినీళ్ల ట్యాంకు నుండి నాళాల ద్వారా ఇంటింటికి సరఫరా చేసే మంచినీరు కలుషిత మైన నీరు సరఫరా అవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నీరు త్రాగడం వలన పిల్లలు, పెద్దల కు నీళ్ల విరోచనాలు, వాంతులు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అనారోగ్య బారిన పడిన ప్రజలు అందుబా టులో ఉన్న అశ్వారావుపేట, సత్తుపల్లి, దమ్మపేట, ప్రైవేట్, ప్రభుత్వ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్నారు. వాంతులు, విరోచనాలతో, కొంతమంది రోగులు అపస్మారక స్థితికి వెళ్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు దమ్మ పేట సెంట్రల్ లైటింగ్ పనులతో దుమ్ము, ధూళితో ప్రజలు మరింత ఆరోగ్యం క్షీణిస్తుంది. వ్యాపార సముదాయాలలోకి దుమ్ము వెళ్లి జలుబు, డస్ట్ ఎలర్జీ, గొంతు నొప్పి వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యలపై పంచాయతీ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసినప్పటికీ వారు నిమ్మకు నీరు ఎత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి మంచినీటి ట్యాంకులను, నీటి శాంపిల్స్ ను పరీక్షలు నిర్వహించాలని, గ్రామంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.పంచాయితీ కార్యదర్శి సంజీవరెడ్డి గ్రామ ప్రజలు సమస్యను మా దృష్టికి తీసుకువచ్చారు. మంచినీళ్ల ట్యాంకులు పరిశీలించాము. నీళ్ల ట్యాంకులను బ్లీచింగ్ తో కడిగి శుభ్రపరిచాము. మంచినీళ్ల శాంపిల్స్ సేకరించి పరీక్షకు పంపుతున్నాము.శాంపిల్స్ వచ్చిన తర్వాతే ఎందువల్ల అనేది తెలుస్తుంది. రోడ్డుమీద దుమ్ము, ధూళి రాకుండా ప్రణాళిక సిద్ధం చేశాము. అది కూడా త్వరలోనే చేస్తాము.ప్రభుత్వ డాక్టర్ మణిదీప్ గ్రామంలోని ప్రజలు విరోచనాలు, వాంతులతో బాధపడుతున్నారు.

## ఊటిలో పేట వ్యవసాయ విద్యార్థుల పర్యటన

## బంగాళదుంప పరిశోధన కేంద్రం సందర్శన



అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త:

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన 3వ సంవత్సర విద్యార్థులు 102 మందిఊటిలో పర్యటించి సెంట్రల్ పొటాటో రీసర్చ్ ఇన్స్టిట్యూట్ ను సందర్శించారు.



ఈ కేంద్రంలోని శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ పటెడ్ పొటాటో పరిశోధన స్థానం చరిత్ర, పరిశోధన స్థానం సాధించిన విజయాలు, అందులో చేపట్టే పరిశోధనలు, ఉష్ణాన్ని తట్టుకునే రకాలు, వ్యాధిని తట్టుకునే రకాలు గురించి వివరించారు. సీడ్ ప్లాట్ టెక్నిక్, టిష్యూ కల్చర్ పొటాటో గురించివివరించారు. వీటిలో టిష్యూ కల్చర్ శిక్షణ పొందిన ఔత్సాహిక యువత స్వయంఉపాధి పొందుతున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులు మ్యూజియంను సందర్శించారు. బంగాళదుంప పంటను పండిరచడం, అందులోని రైతులు పాటించే ప్రధానయాజమాన్య పద్ధతుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ విజ్ఞాన యాత్రకుటూర్ లీడర్లుగా డాక్టర్ శిరీష, టి శ్రావణ్ కుమార్, డి స్రవంతి, ఎ శ్రీజన్‌లు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమించాలని ఎస్‌కేఎం నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, సయ్యద్ సలీం, సోడే ప్రసాదులు పిలుపునిచ్చారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ



మండల కార్యాలయంలో ఎస్‌కెఎం మండల కమిటీ సమావేశం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న జరుగు జాతీయస్థాయిలో అన్ని జిల్లా కేంద్రాలలో మండల కేంద్రాలలో జరుగు ధర్నాలు ప్రదర్శనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే అశ్వరావుపేట మండల కేంద్రంలో జరుగు ధర్నాలో రైతులు కార్మికులు యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీస్‌లు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామంలో జరిగిన భూ వివాదంలో కత్తులతోదాడులకు పాల్పడిన కేసులో ముగ్గురిని పోలీస్‌లు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. భూ తగాదాలో కత్తులతో దాడి చేసిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని ఎస్ఐ యయాతి రోజు మీడియా ముందు హాజరు పిరిచి కోర్టుకు సరెండర్ చేశారు. కాగా సదరు ముగ్గురు వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారిని సత్తుపల్లి 2జెల్‌కు రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి

దుమ్ముగూడెం,ప్రబాతవార్త :

మండల పరిధిలోని మంగువాయిబాడువా గ్రామానికి చెందిన ఒక యువతి కొన్ని రోజుల క్రితం పురుగుముందు సేవించి చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. మృతిచెందిన యువతికు చెందిన కుటుంబ గత కొన్ని సంవత్సరాల క్రితం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి దుమ్ముగూడెం మండలం మంగువాయిబాడువా గ్రామానికి బ్రతుకుదెరువు నిమిత్తం వచ్చారు. ఈ క్రమంలో ఆ యువతి కొన్ని రోజుల క్రితం మనస్థాపానికి గురై పురుగుమందు సేవించింది. మృతిచెందిన యువతి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కుంటలో పదవ తరగతి చదువుతుంది.




## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి:





దమ్మపేట, నవంబర్ 25 ప్రభాతవార్త:

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పట్వారిగూడెంగ్రామంలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులను మహిళలకు జారె చేతుల మీదుగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థికస్వావలంబన కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ వడ్డీలేని రుణాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాలకు ఎల్లపుడు అండగాఉంటుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగానియోజకవర్గంలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించి 60 కి పైగా సర్పంచ స్థానాలను మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మహిళా సంఘాల సభ్యులుకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పేట విద్యార్థులు



అశ్వారావుపేట టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:

అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలోచేపట్టిన వైజ్ఞానిక ప్రదర్శనకు పాల్గొననున్నారు. ఒక విద్యార్థిని ఇన్స్పైయిర్ అవార్డుకు ఎంపిక కాగా తాను తయారుచేసిన ఇన్స్పైయిర్ ప్రదర్శనతోపాటు మిగిలిన ఆరుగురు విద్యార్థులు తాము తయారు చేసిన ప్రదర్శనలతో హాజరుకానున్నారు. ప్రధానోపాధ్యాయురాలు హరిత ఆధ్వర్యం లో గైడ్ టీచర్లు లక్ష్మయ్య, చలపతిరావు, మధుసూధనరావు, సువార్తమ్మ, పర్వీన్, మధుబాబుల సహకారంతో ప్రదర్శనలను సిద్ధం చేసారు. వీటిని గురువారం నుండిరెండు రోజులు పాటు కొత్తగూడెంలోని సెంట్ మేరీస్ స్కూల్ లో జరిగే జిల్లా స్థాయి ప్రదర్శన పోటీలలో ప్రదర్శించ నున్నారు. విద్యార్థులు ప్రదర్శనలు తయారు చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## అగ్నిప్రమాదానికి గురైన మహిళ చికిత్స పొందుతూ మృతి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్నఅరుణాచలక్షేత్రంలో ఈ నెల 17వ తేదీన దీపాలు వెలిగించే క్రమంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో గాయాలపాలైన మహిళ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. కూనవరం గ్రామానికి చెందిన కొందరు మహిళలు నర్సాపురంలోని అరుణాచలక్షేత్రానికి ఈ నెల 17వ తేదీన దైవదర్శనానికి వచ్చారు. దేవాలయంలో పూజలు నిర్వహించే క్రమంలో దీపాలు వెలిగిస్తూ కృష్ణవేణి, ఈశ్వరమ్మ అనే మహిళలకు ప్రమాదవశాత్తు కాలిన గాయాలు అయ్యాయి. అందులో కృష్ణవేణి, అనే మహిళకు కాలిన గాయాలు అవ్వగా, కుటుంబసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కృష్ణవేణి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. దీంతో కుటుంబసభ్యులు దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# పర్యావరణ పరిరక్షణతోనే..మనిషి మనుగడ.

**ఏన్కూరు, నవంబర్ 25, ప్రభాత వార్త**

:పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం..మన చేతుల్లోనే ఉంది.మొక్కలు నాటండి..పర్యావరణాన్ని కాపాడండి..అందమైన ప్రకృతిని విధ్వంసం చేయకండి.కాలుష్య రహిత వాతావరణాన్ని కలిగించడం మన బాధ్యత..గలగల పారే సెలయేర్లు..నదులు..కొండల నడుమ నుండి జారే జలపాతాలు..అందమైన పూదోటలు..హరితవరణాన్ని తలపించే చెట్లు..పక్షుల కువకువలు..కోయల కుహకుహలు వీటన్నింటిని ఆస్వాదించని వారెవరుంటారు.ప్రకృతి ఒడిలో సేద తీరాలనీ ఎవరికి ఉండదు..మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే ఈ ప్రకృతి ముందు..ముందు రానున్న రోజులు ఇలాగే ఉంటుందా..పూర్తిగా అంతరించిపోతుందా..పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న వాతావరణము..చెట్లను నరికి వేయడం..వర్షాలు లేకపోవడం భారీగా పరిశ్రమలను ప్రారంభించడం వీటి దృష్ట్యా ప్రకృతి పచ్చదనం కనుమరుగు అవుతుంది అనడంలో సందేహం లేదు.మన చుట్టూ ఉండే గాలి..నీరు..నేల..వివిధ రకాల మొక్కలు..పక్షులు.. జంతువులు వీటన్నింటిని కలిపి పర్యావరణంగా పేర్కొనవచ్చు. చెట్లు..పక్షులు..జంతువులను జాగ్రత్తగా చూసుకుంటే మనిషి బ్రతకడానికి గాలి..నీరు..నేల..ఆహారం..వీటి నుండి లభిస్తాయి.అవి క్షేమంగా ఉంటేనే మనిషి కూడా క్షేమంగా ఉంటాడు.మన మనుగడ సాధ్యమవుతుంది.పెరుగుతున్న జనాభా వల్ల ఇంధనం వాడకం కూడా పెరిగిపోతుంది.ఇండ్లల్లో..ఫ్యాక్టరీలలో విద్యుత్ అవసరాల కోసం వాహనాలు..వ్యవసాయ పనుల్లో ఇంధనం తప్పనిసరిగా అవసరం.పూర్వం పురుషులకే పరిమితమైన వాహనాలు నేడు మహిళలు కూడా నడపడం వల్ల కాలుష్యం పెరిగిపోతుంది. ప్రజల





ఆలోచనలో మార్పు రావాలి..పక్క వీధుల్లోకి ఉన్న కిరాణా దుకాణాలకు వాహనాన్ని ఉపయోగించే బదులు..నడిచి వెళ్తే ఆరోగ్యానికి మంచిదని గ్రహించుకోవడం తోపాటు కాలుష్యాన్ని తగ్గించిన వారవుతారు. పరిశ్రమలు పెరిగిపోవడం వల్ల వేలాదిమందికు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ ఘన..ద్రవ..వాయు రూపంలో కాలుష్యాన్ని చుట్టూ పరిసరాల్లోకి వదులుతున్న ఈ వ్యర్థాలు కొన్ని నీటిలో కరిగి..రసాయనిక మురికి నీరుగా..కొన్ని ఘన రూపంలోనే విష రసాయనాలుగా..మరికొన్ని రసాయనాలను కలియబెట్టినప్పుడు..విష వాయువులుగా పరిశ్రమల చుట్టూ కమ్ముకుంటున్నాయి.సరుకులు..కూరగాయలు మొదలైనవి తేవడానికి ప్లాస్టిక్ సంచులు వాడుతున్నారు.వీటి వాడకం వలన కూడా వాతావరణ కలుషితం అవుతుంది.ప్లాస్టిక్ వాడకాన్ని మానేసి బుట్టలతో..నారతో తయారుచేసిన సంచులను వాడితే కనుక వాతావరణంలో కాలుష్యం కొంతవరకు నియంత్రించవచ్చును.శరీరం నుండి వెలువడే దుర్గంధం నుండి ఉపశమనం పొందడానికి రకరకాల బాడీ స్ప్రేలను ఉపయోగిస్తుంటారు.ఈ స్ప్రేలను తయారు చేయడానికి వివిధ రకాల రసాయనాలు ఉపయోగిస్తున్నారు.ఈ రసాయనాల వలన కాలుష్యం ఏర్పడుతుంది.కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ కూడా నడుం బిగించాలి.ముఖ్యంగా మహిళలు కట్టెల పొయ్యిలను వాడకుండా ఉండడం..ఇంట్లో..పెరట్లో మొక్కలు పెంచడం..గిన్నెలు కడిగిన నీటిని..బట్టలు ఉతికిన నీటిని వృధా కానివ్వకుండా..మొక్కలకు మళ్లించడం..మొదలైన చర్యలు వలన పర్యావరణాన్ని పరిరక్షించడానికి దోహద పడిన వారవుతారు.చిన్నతనం నుండే పిల్లలకు పర్యావరణ ప్రాముఖ్యతను తెలియపరచాలి.వారి స్నేహితుల పుట్టినరోజుకు మొక్కలను బహుమతులుగా ఇవ్వమని చెప్పాలి.దీని వలన వారికి మొక్కలు పర్యావరణానికి ఏ విధంగా ఉపయోగపడతాయో.. వాటి వలన లాభాలు తెలుసుకుంటారు .పాత వాహనాలకు తరచుగా పొల్యూషన్ చెకింగ్ చేస్తూ ఉండాలి. లేదా ఎక్కువ సంవత్సరాల వాడకం తర్వాత వాటిని మార్చి..కొత్తవి కొనుగోలు చేస్తూ ఉండాలి.మొబైల్స్ ఫోన్ల వాడకం అవసరం అయినా మేరకు మాత్రమే ఉపయోగించాలి.దాని నుండి వెలువడే రేడియేషన్ వలన కూడా పర్యావరణము కాలుష్యానికి గురవుతుంది.పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం..మన చేతుల్లో నే ఉంది.ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి.. పచ్చదనాన్ని..పర్యావరణాన్ని కాపాడండి.అందమైన ప్రకృతి ధ్వంసం చేయకండి.కాలుష్య రహిత వాతావరణన్ని కలిగించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

# ఇక మీదట మీసేవ..మీ మొబైల్ లోనే!

**వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్ల జారీ ప్రారంభం.**

**సేవలో 8096958096 వాట్సాప్ నెంబర్**

**.ఏన్కూరు, నవంబర్ 25, ప్రభాత వార్త**

:తెలంగాణ రాష్ట్రంలో నివసించే ప్రజలకు అతి ముఖ్యమైన మీసేవ సేవలు మరింత సులభతరం అయ్యాయి. ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకు చేర్చడంలో భాగంగా.. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు పెద్ద శుభవార్తను అందించింది.ఇకపై క్యాస్ట్..ఇన్ కం.. రెసిడెన్షియల్ వంటి ఏ సర్టిఫికెట్ కావాలన్నా మీసేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి కిలో నిలబడాల్సిన అవసరం లేకుండానే.. నేరుగా ఫోన్ లోని వాట్సప్ ద్వారానే పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం అందుబాటులో తీసుకొచ్చింది. విద్యార్థులు పౌరులు రైతులు ఎవరైనా సరే ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే మీసేవ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉందే. ఏ సర్టిఫికెట్ కావాలన్నా మీసేవ కేంద్రం..ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది.ఆ తర్వాత ఆధునిక పద్ధతులు అందుబాటులోకి రావడం తో కొన్ని సేవలకు మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంట్లో ఉంటూ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా సులభంగా పలు దరఖాస్తులు




చేసుకునేవారు.ఇప్పుడు ఆ పద్ధతి మారి కాస్త ముందుకు అడుగేసి మీ సేవలోని అందుబాటులో ఉన్న సగానికి పైగా సేవలను వాట్సాప్ లోనే పొందవచ్చు.కాళ్లు అరిగిపోయేలా..మండలో ఎక్కడికి వెళ్లకుండానే స్మార్ట్ ఫోన్ ద్వారానే వాట్సప్ లో జస్ట్ క్లిక్ తోనే పూర్తి సమాచారాన్ని..పత్రాలను పొందవచ్చు.ఇది ప్రజలకు ఎంతో మేలు చేసేదిగా ఉంటుంది.ఈ నూతన డిజిటల్ సేవలను ఇటీవల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంభించారు.ప్రజలకు మరింత పారదర్శక..వేగవంతమైన..సులభమైన సేవలు అందించాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ వ్యవస్థలో 8096958096 వాట్సాప్ నెంబర్ ను మొబైల్లో సేవ్ చేసుకొని..వాట్సప్ ద్వారా మీసేవ సేవలన్నీ పొందవచ్చు.ఈ వాట్సప్ నెంబర్ కు సందేశం పంపితే..సర్టిఫికెట్ల దరఖాస్తు..స్టేటస్ చెక్..ఆమోదము లేదా నిరాకరణ సమాచారము..చివరికి సర్టిఫికెట్ డౌన్ లోడ్ వరకు అన్ని వాట్సప్ లోనే పూర్తిచేసుకునే అవకాశం లభిస్తుంది. దరఖాస్తుదారులు ఇకపై పదే పదే మీసేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా..ఇంట్లోనే పనుల మధ్య లోనే అవసరమైన పత్రాలను పొందగలరు.ప్రజల సమయం..ప్రయాణ ఖర్చు ఆదా కావడం..దరఖాస్తు ప్రక్రియలో..అవాంచిత ఆలస్యం తగ్గడం..ఈ సేవల ప్రధాన ప్రయోజనాలు..తెలంగాణ డిజిటల్ గవర్నర్స్ దిశగా ఇది మరో ముందడుగుగా నిలుస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.మెటా..మీసేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మీసేవ సర్వీస్ ఆన్ వాట్సాప్ ను అందుబాటులోకీ తెచ్చింది.మీసేవ ద్వారా అందించే 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన580 పైగా పౌర సేవలను తాజాగా వాట్సప్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.ప్రస్తుతము ఈ సేవలు ఆంగ్లము లో అందుబాటులో ఉన్నాయి.వాయిస్ కమాండ్ ఫీచర్ ను కూడా అభివృద్ధి చేస్తున్నారు.రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ విభాగాలకు సేవలు విస్తరించనున్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ.

**మఠంపల్లి. నవంబర్ 25 ప్రభాతవార్త.**

మఠంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ ఆ దూరి స్రవంతి కిషోర్ రెడ్డి మహిళలకు చీరలు అందజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు.




## శెట్టిపల్లి నారాయణ..బసవమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్డు బాగు



**.ఏన్కూరు, నవంబర్ 25, ప్రభాత వార్త :**

మండల పరిధిలోని కేసు పల్లి గ్రామానికి చెందిన..ఖమ్మం జిల్లా గ్యాస్ట్రోఎంటరాల జిస్ట్ ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులైన శెట్టి పల్లి నారాయణ..బసవమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహకులు శెట్టిపల్లి నాగేశ్వరరావు సుమారు లక్ష రూపాయల ఖర్చుతో మండల కేంద్రమైన ఏనుకూరు లోని రోడ్డును బాగు చేయడం జరిగింది.శెట్టిపల్లి నాగేశ్వరరావు తన చదువుకున్న గ్రామానికి ఎంతో కొంత సేవ చేయాలని తపనతో ఏనుకూరు లోని బొడ్రాయి బజార్ నుంచి..మార్కెట్ కార్యాలయం వరకు వెళ్లే రహదారి ముళ్ల కంపలతో..నిండి ఉండడంతో ఆ రహదారిన గ్రామస్తులు నడిచి వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి లేకుండా పోయింది.సుమారు 30 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంపలు కమ్ముకొని ఉండడంతో..ఆ వైపు మనిషి నడిచే పరిస్థితి లేకుండా పోవడంతో..ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముందుకు రావడంతో ఈ రోడ్డుకు మహర్దశ కలిగించిందని ఏన్కూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.చేరువు కట్ట బజార్ లోని బొడ్రాయి బజార్ నుంచి..శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి మీదుగా..వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు ఉన్న రోడ్డు ను బాగు చేయడంతో గ్రామస్తులు వాహనాల పైన కూడా వెళ్లే అవకాశం కలిగింది.అదే విధంగా ఆ వైపున వెళ్లే రైతుల సైతం పంట పొలాలకు వెళ్లే అవకాశం కలిగించింది.ఆ రోడ్డు బాగు చేయించినందుకు శెట్టి పల్లి నాగేశ్వరరావుకు ఏన్కూరు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి మనిషి..చివరి చోటు అందంగా..ఆహ్లాదకరముగా ఉండాలనే గొప్ప సంకల్పంతో శెట్టిపల్లి నారాయణ బసవమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏనుకూరులోని..వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న వైకుంఠదామము అధ్వానంగా ఉండడంతో ఈ విషయం తెలుసుకున్న కేసుపల్లి గ్రామానికి చెందిన..ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు అభివృద్ధి చేసేందుకు ముందుకు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ వైకుంఠ దామములో ముళ్ళపోదల తొలగింపు..చెత్త చెదారం..అందులో ఎక్కడెక్కడ నీరు నిలవ కూడా ఉండకుండా కాలువల తవ్వకం..మొక్కలు నాటడం వంటి కార్య క్రమాలు చేపట్టారు.

## వైరా మండలంలో రిజర్వేషన్లు ఖరారు

**22 పంచాయతీలకు రిజర్వేషన్ ప్రకటించిన అధికారులు**

**వైరా రూరల్ నవంబర్ 25 (ప్రభాతవార్త )**

వైరా మండలంలోని 22 పంచాయతీలకు రిజర్వేషన్లు అధికారులు ప్రకటించారు వైరా మండలంలోని సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు చేశారు మహిళా రిజర్వేషన్లను లాటరీ లో ఎంపిక చేశారు గతంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కేటాయించగా అప్పట్లో ఎక్కువ సంఖ్యలో బీసీలకు సీట్లు కేటాయించారు కోర్టు తీర్పు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈసారి మొత్తం రిజర్వేషన్లను 50 శాతం పెంచకుండా సర్దుబాటు చేశారు దీంతో పంచాయతీల్లో సందడి నెలకొంది వైరా మండలంలో 22 పంచాయతీలలో ఎస్టీలకు ఖానాపురం ఎస్సీలకు పాలడుగు ముసలమడుగు కొండ కుడిమ గన్నవరం ఎస్సీ మహిళలకు రెబ్బవరం పుణ్యపురం అష్టగుర్తి బీసీలకు సిరిపురం లింగన్నపాలెం బీసీ మహిళలకు గోవిందపురం రిజర్వ్ చేశారు ఓసి జనరల్ కు గొల్లపూడి స్నానాల లక్ష్మీపురం స్టేజి పినపాక నారపనేని పల్లి గొల్లినపాడు వల్లపురం ఓసి మహిళలకు తాటిపూడి గరికపాడు విప్పల మడక కొస్టాటల దాచపురం గ్రామాలను ఖరారు చేశారు. 22 పంచాయితీలలో ఎస్సి 7 ఎస్టి 1 బీసీ మూడు జనరల్ 11 మహిళా రిజర్వేషన్లు తొమ్మిదిగ నిర్ణయించారు. దీంతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది

# నేడు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి వారి కళ్యాణం....

**- హాజరుకానున్న ఎమ్మెల్యే దంపతులు....**

**సత్తుపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం కాకరపల్లి గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర మల్లేశ్వర స్వామి ఈర్ల అంకమ్మ దేవస్థానం నందు బుధవారం రాత్రి శ్రీ వల్లి దేవా సేనసమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అభివృద్ధి ప్రదాత వనమా శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ లు హాజరవుతున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో



ఉదయం ఎనిమిది గంటల నుంచి ఆలయ అర్చక స్వామి మన్యం సాంబశివరావు ఆధ్వర్యంలో అభిషేకాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి 8: 32 నిమిషాలకు స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించ తలపెట్టినట్లు ఆలయ అభివృద్ధి ప్రదాత వనమా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరుతున్నారు.




## సత్తుపల్లి సింగరేణిలో నల్ల బ్యాడ్జిలతో నిరసన...

**- నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని హెచ్ఓడిలకు వినతి పత్రం..**

**- సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు....**



**సత్తుపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్ లనురద్దు చేయాలని సత్తుపల్లి సింగరేణి ఏరియాలో ఐక్య కార్మిక సంఘాలు నాయకులు ఉద్యోగులు మంగళవారం నిరసన ప్రదర్శన చేశారు. సత్తుపల్లి సింగరేణి సంస్థ జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో గని మేనేజర్లకు సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ , కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు , ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. ప్రైవేట్ పెట్టుబడి దారులు , విదేశీ పెట్టుబడిదారులకు , పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మికులు కార్మిక సంఘాల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని అదేవిధంగా కార్మికులు అనేక పోరాటాల వల్ల సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కలరాస్తుందని తెలియజేశారు. కార్మికుడు పనిగంటలు పెంపు , ఉద్యోగ భద్రత , సమ్మె చేసే హక్కును కోల్పోవడం లాంటి అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా నేడు సాయంత్రం జరగబోయే అన్ని ఏరియాలలో జిఎం కార్యాలయాల వద్ద జరిగే కార్యక్రమాన్ని మన సత్తుపల్లి లో కూడా పెద్ద ఎత్తున సింగరేణి కార్మిక వర్గం పాల్గొనాలని , సింగరేణి ఐక్య కార్మిక సంఘాల కార్యచరణకు ప్రతి కార్మికుడు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ , ఫిట్ సెక్రటరీ నరసింహారావు , సిఐటియు నాయకులు సంపత్ , కార్తీక్ , టీబీజీకేఎస్ నాయకులు చంద్రశేఖర్ , ఐఎన్టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ.వి రెడ్డి వివిధ కమిటీ నాయకులు చంద్రమోళి , రిషీశ్వరరావు , దొడ్డేపల్లి రమేష్ , పొట్టి కిరణ్ , రషీద్ , రాము , అస్గర్ ఖాన్ , సీతారామరాజు , కిషన్ రావు , నరేందర్ , అశోక్ , రమేష్ , నజీర్ , బాజీ , అఫ్రోజ్ , శ్రీనివాసరావు , గోపి , ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపోను సందర్శించిన ఖమ్మం ఆర్ఎం

**- ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాం: ఆర్ఎం**

**సత్తుపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త :**



సత్తుపల్లి ఆర్టీసీ డిపోను ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ సరిరాం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ ఖమ్మం రీజియన్ లో ప్రయాణికుల సంఖ్య కు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచామని, పుణ్యక్షేత్రాల దర్శన పేరుతో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని భక్తులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాముల సౌకర్యం ఖమ్మం రీజన పరిధిలో అన్ని డిపోల నుండి బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అయ్యప్పలు వారు సూచించిన రూట్ ప్రకారం బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆర్ఎం అన్నారు. యాత్ర దానం దాతలు ముందుకు వచ్చినట్లయితే ప్రత్యేక బస్సులను ప్రత్యేక అవసరాలు ఉన్నవారికి ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. యాత్ర దానం విజయవంతం చేయడానికి దాతలు ముందుకు రావాలని , ప్రయాణికుల రద్దీను బట్టి ఆయారూట్లలో బస్సుల సంఖ్య పెంచినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వివాహది శుభకార్యాలకు అద్దె ప్రాదిపదికన బస్సులను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని సత్తుపల్లి బస్టాండ్ ను పరిశీలించి, గ్యారేజీ సిబ్బందితోసమావేశమయ్యారు. డిపో అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను డిపో మేనేజర్ ఊటుకూరి సునీత కు ఆర్ఎం వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత, అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చిలువేరుసాహితి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో కేంద్ర విధానాల తీరుపై ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు

**సత్తుపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త:**

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సత్తుపల్లిలో మంగళవారం ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నిరసనప్రదర్శనలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ ఉత్పత్తులను ప్రోస్సింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులను రైతులు కిపంచాలని, రైతు పండించిన పంటలో కనీసం మద్దతు ధర చట్టం కొనుగోలు గ్యారెంటీ చేస్తూ చేయాలని కార్మిక చట్టాలను కాలరాస్తు నాలుగు లేబర్ కోడ్ లను అమలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిషన్ మోర్చ (ఎస్ కె ఎం ) పిలుపుమేరకు సత్తుపల్లిలో నిరసన ర్యాలీ నీలం రామచంద్రన్ భవనం నుంచి పాత బస్టాండ్ కాకర్లపల్లి రోడ్డు, బాలాజీ థియేటర్ మీదుగా రింగ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. రింగ్ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమరపుడిఅమర్లపూడి శరత్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజరు, సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు పింగళిసామేలు మాట్లాడుతూ బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుంచి రైతుల పట్ల కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని దాంట్లోభాగంగానే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్మికుల కష్టపడి సాధించు కున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నేడు నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం కోసం తీవ్రమైన ప్రయత్నం జరుగుతుందని వారు అన్నారు. వ్యవసాయ రంగాన్ని మొత్తాన్ని నేడు కార్పొరేట్ సెక్టార్లకు అప్పజెప్పి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకోవడం కోసం చూస్తున్నదని వారు అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు ను ఉపసంహరించుకోవాలని, భారత దేశం పై అమెరికా 50 శాతం సుంకం విధించడాని ఎదురుకోవాలని పత్తి ప్యాడి పరిశ్రమ రంగాలలో స్వేచ్ఛ వాణిజ్యం రద్దు చేయాలని పత్తిపై 11 సూపర్ సుంకని రద్దు చేసిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అఖిలభరత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, బొజ్జ విశ్వనాధం, టీ యూ సి ఐ నాయకులు చెన్నారవు, సత్యం,ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు అలివేలు, భద్రమ్మ, పద్మ, రాధా కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, చాలాగుల్లా కృష్ణ,కంచర్ల రమేష్, భూషణం ఐ. శ్రీను, రామకృష్ణ, సిపిఐ నాయకులు యోబు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరు రామకృష్ణ పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త :**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం (ఐటీడీఏ) నిధులతో మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు మంగళవారం ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు ఒక్కొక్కరికి రెండు జతలు చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందించిన బట్టలను పిల్లలకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిరుపేదలకు మంజూరైన ఇళ్లను కొత్తగా నిర్మించుకున్న వాటిని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సే లబ్ధిదారులు గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని మెహరీన్ షా బేగం, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, సర్కిల్ సూపర్వైజర్లు రజిని, గంగాజలం, వసంత, కాంగ్రెస్ నాయకులు నరుకుల్లా అప్పారావు, అంగన్వాడి టీచర్, తల్లులు, గ్రామస్తులు హాజరైయ్యారు.



## ప్రాథమిక ఉన్నత పాఠశాల కు సౌండ్ బాక్స్, ఆట బొమ్మలు వితరణ

**కల్లూరు,నవంబర్ 25, ప్రభాతవార్త:**



సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్ అనుచరుడు, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మర్సకట్ల బాలరాజు (శౌరీ) మంగళవారం పెద్దకొరుకోండి ప్రాథమిక ఉన్నత పాఠశాల పిల్లలకు అవసరమైన సౌండ్ బాక్స్, ఆట వస్తువులను స్కూల్ యాజమాన్యమునకు గ్రామస్తుల సమక్షంలో అందజేశారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన విగ్రహ దాతలు...



**సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉశ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి విగ్రహ దాత మహారాష్ట్ర నాందూర వాస్తవ్యులు వెంకట ఫణీంద్రబాబు వాణి రాధిక దంపతులు హాజరై మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దీక్షాదారులు 180 మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దంపతులను స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీ వరకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్, అన్నదాన కమిటీ ఇంచార్జ్ భీమిశెట్టి శ్రీనివాసరావు, వెంకట సురేష్ ఆచార్యులు, గోదా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను తగుల పెట్టొద్దు..

కూసుమంచి, నవంబర్ 25 (ప్రభాతవార్త) : రైతులు వరి కొయ్యలను తగుల పెట్టొద్దని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సూచించారు. మంగళవారం కూసుమంచి మండలంలోని జుజురావుపేట గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన



సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం కుసుమంచి రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా సబ్సిడీపై పెసర, వడ్ల గింజలను రైతులకు అందజేశారు. అనంతరం జజ్జనరావుపేట, గట్టుసింగారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం గట్టు సింగారం గ్రామంలోని యాసంగి మొక్కజొన్న పైరును సందర్శించి రైతులకు చీడపీడల నివారణ గురించి సూచనలు చేశారు. విత్తన మొక్కజొన్న సాగు చేసే రైతులందరూ తప్పనిసరిగా సంబంధిత కంపెనీలో ఏజెంట్లనుండి అగ్రిమెంట్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, వంశీ, రైతులు పాల్గొన్నారు.




## ఎన్నికల ఏర్పాట్లు శరవేగంగా పూర్తి చేయాలి

నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:



జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లును శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఆదేశించారు. మంగళవారం నేలకొండపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎన్నికలకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై ఆమె అధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, సౌకర్యాలు తదితర అంశాల పై సమీక్షించారు. పలు సూచనలు, సలహాలు ఆమె చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు ను పూర్తి చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేయవద్దని ఆమె హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలకు పంపించే వాహనాలను సిద్ధం చేసుకోవాలని ఆమె చెప్పారు. అధికారులు, సిబ్బంది ఎన్నికలకు అప్రమతంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ. మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ సంస్కారాలకు వసతులు కరువే..?





కొణిజర్ల నవంబర్ 25 ప్రభాత వార్త : చనిపోయిన వారికి సగౌర్వంగా అంతిమ సంస్కారాలు (అంత్యక్రియలు) నిర్వహించాలనే సంకల్పంతో నాటి ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సకల సౌకర్యాలతో వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసినసంగతి తెలిసిందే.. కానీ వాటికి నేడు కొన్ని గ్రామాల్లో అధికారులు పర్యవేక్షణ లోపంతో అక్కడికి వచ్చిన వాళ్లకు కనీసం కాళ్ళు కడుక్కోవడానికి నీళ్లు కూడా దొరకని దుస్థితి దాపరించింది అనడంలో సందేహం లేదనిపించేలా కొణిజర్ల మండల పరిధిలో కొత్తకాచారం గ్రామ వైకుంఠ ధామాన్ని ఒక్కసారి చూస్తే తెలుస్తుంది ఎలావుందో. ఉన్న గేటు విరిగిపోయి గోడకు వేలాడుతున్నా మరమ్మత్తుకు నోచుకోక పోగా, చితి వాటిక ప్రక్కనే పెద్ద గొయ్యి తీసి వదిలేయడంతో హిందూ సంప్రదాయం ప్రకారం కాటి చుట్టూ శవాన్ని మూడుసార్లు తిప్పి అంతిమ సంస్కారాలు నిర్వహించడం అనవాయితీ కాగా ఆ ప్రక్కనే గొయ్యి ఉండడంతో చాలా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, స్థానికంగా బోరు ఉన్నా చుక్క నీళ్లు దొరికే పరిస్థితి లేకపోవడంతో, ట్యాంకర్తో తెచ్చుకో వాల్సి రావడమే కాక, పరిసరాలు చెత్త, చెదారంతో దుర్భరంగా ఉన్నాయని, గేటు లేకపోవడంతో కొందరు ప్రబుద్ధులకు పేకాట స్తావరానికి అడ్డాగా మార్చుకొని నిర్వహిస్తుండడం కొసమెరుపు, దీనికి గల ప్రధాన కారణం గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, పర్యవేక్షణ లోపమేనని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. తక్షణమే సంబందించిన అధికారులు స్పందించి వైకుంఠ దామాల్లో సరైన వసతులు కల్పించి, గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు కీలకపాత్ర

కారేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలో 41 గ్రామపంచాయతీలలో 45 వేల 41 మంది ఓటర్లకు 356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస రావు అన్నారు. రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనింగ్ రాజేష్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికలను సమర్థంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులు సహకరిస్తుం టారని, మండలంలో 13 క్లస్టర్లకు 3 మంది రిటర్నింగ్ అధికారు లు నామినేషన్ల ప్రక్రియ, 41 గ్రామ పంచాయతీలకు 41 మంది సహాయ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలపై పూర్తిస్థాయిలో మాస్టర్ ట్రైనీలు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మూడవ విడత మండలంలో ఎన్నికలు ఉండవచ్చుని నోటిఫికేషన్ విడుదలైన తర్వాత సమగ్ర వివరాలతో కూడిన సామగ్రిని రిటర్నింగ్ అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ రమేశ్, ఎంఈఓ జయరాజ్, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పొలాలలో పంట అవశేషాలు తగలబెట్టొద్దు

నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:



పొలాలలో పంట అవశేషాలను తగలబెట్టొద్దని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో పంట అవశేషాలను తగలబెడుతున్న రైతుల వద్దకు ఆమె వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ఏవో ఏం రాధ మాట్లాడుతూ భూమిలో మేలు చేసే సూక్ష్మ క్రిములు లక్షల సంఖ్యలో ఉంటాయని చెప్పారు. వాటి వలన భూమిలో సేంద్రియ పదార్థం ఏర్పడుతుందని అన్నారు. పంట అవశేషాలు తగలబెట్టినట్లుయితే సూక్ష్మజీవులు చనిపోతాయని అన్నారు. దీని వలన భూమి సారం కోల్పోతుందని చెప్పారు. రైతులు రోటావేటర్ ద్వారా అవశేషాలను కలియదున్ని నీరు పెట్టాలని అన్నారు. అనంతరం, సింగిల్ సూపర్ ఫాస్పెట్ చల్లితే అవశేషాలు మురిగి ఎరువుగా తయారు అవుతుందని అన్నారు. కావునా, రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా చూడాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అరవింద్, రైతులు పాల్గొన్నారు.

## మండల కేంద్రాలకు చేరిన బ్యాలెట్ బాక్సులు.



తిరుమలాయపాలెం, నవంబర్ 25 (ప్రభాతవార్త)

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వేషన్లపై క్లారిటీ రావడంతో అధికారులు పోలింగ్ ఏర్పాట్లలో స్పీడ్ పెంచారు. రిజర్వేషన్ల కారణంగా ఎన్నికల నిర్వహణ కొంత ఆలస్యమైన విషయం తెలిసిందే. ఎట్టకేలకు రిజర్వేషన్లు కొలిక్కిరావడంతో కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్ నుంచి బ్యాలెట్ బాక్సులు కదిలాయి. ఇప్పటికే ఎన్నికల సామగ్రి కొంత మండల కేంద్రాలకు చేరుకోగా.. మిగతా సామగ్రిన కూడా తరలిస్తున్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంకు బ్యాలెట్ బాక్సులు మంగళవారం చేరాయి. మండలంలోని 40 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 356 వార్డులకు గాను 10 అదనపు బాక్సులతో మొత్తం 392 బాక్సులు మండల పరిషత్ కార్యాలయంలో భద్రపరిచారు. వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.కే సిలార్ సాహెబ్ నేతృత్వంలో బ్యాలెట్ బాక్సులు పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించిన బాక్సులు ఈ కేంద్రం నుంచి తీసుకెళ్లి తిరిగి కౌంటింగ్ పూర్తి కాగానే ఇదే కేంద్రంలో సంబంధిత రిటర్నింగ్ అసిస్టెంట్, రిటర్నింగ్ అధికారులు అప్పచెప్పాల్సి ఉంది. అందుకు తగిన ఏర్పాట్లును పరిశీలించారు.

## విద్యుత్తు ఏఈ కే.రామారావుకు ఏడీగా పదోన్నతి

నేలకొండపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త:



నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ గా పని చేస్తున్న కే.రామారావుకు పదోన్నతి లభించింది. ఇల్లందు ఏడీ (ఆపరేషన్) గా ఆయన పదోన్నతి దక్కింది. ఈ మేరకు మంగళవారం నేలకొండపల్లి విద్యుత్తు ఏఈ బాధ్యతలు నుంచి ఆయన రిలీవ్ అయ్యారు. నేలకొండపల్లి విద్యుత్ ఏఈగా కే.రామారావు మండల ప్రజలతో సన్నిహితంగా ఉంటూ ఉత్తమ అధికారిగా మంచి గుర్తింపు పొందారు. జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ చూపి ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారంలో తనదైన ముద్రను వేసుకున్నారు. పదోన్నతి పై బదిలీ వెళ్తున్న విద్యుత్ ఏఈ కే.రామారావు ను పలువురు రాజకీయ నాయకులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు


## మండల కేంద్రాలకు చేరిన బ్యాలెట్ బాక్స్ లు



నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేశారు. జిల్లా కేంద్రం నుంచి నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు కేంద్రంకు బ్యాలెట్ బాక్సులు మంగళవారం చేరాయి. మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 300 వార్డులకు గాను 360 బాక్స్ లను జిల్లా కేంద్రం నుంచి కొత్తకొత్తూరు లోని డ్రిస్టిబ్యూషన్, రిస్పెషన్ కేంద్రంలో భద్రపరిచారు. వీటిని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ నేతృత్వంలో బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించిన బాక్స్ లు ఈ కేంద్రం నుంచి తీసుకెళ్లి తిరిగి కౌంటింగ్ పూర్తి కాగానే ఇదే కేంద్రంలో సంబంధిత రిటర్నింగ్. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అప్పచెప్పాల్సి ఉంది. అందుకు తగిన ఏర్పాట్లును పరిశీలించారు.

# పంచాయతీ ఎన్నికలకు "సైరన్"




## మూడు విడుదలగా ఎన్నికలు

### ఖమ్మం జిల్లాలో ఐదు పంచాయతీలు మినహా 566 పంచాయతీలకు జరగనున్న ఎన్నికలు

**ఖమ్మం నవంబర్ 25, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 11, 14, 17 పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి మంగళవారం నుంచే అమల్లోకి వచ్చిందని రాణి కుముదిని స్ప చేశారు.కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్స్ కు స్టే విధించారు. నవంబర్ 27 నుంచి తొలి విడత పోలింగ్కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 571 గ్రామపంచాయతీలో ఉండగా వీటిల్లో పెనుబల్లి మండలంలో ఒకటి, ఏన్కూరు మండలంలో నాలుగు గ్రామపంచాయతీలు మినహా మిగతా 566 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి సంబంధించిన విధి విధానాలు ఇప్పటికే ఆయా గ్రామం పంచాయతీలకు అధికారులు వెల్లడించారు. పంచాయతీ రిజర్వేషన్ల ప్రాతిపదికన రూపొందునున్న ప్రక్రియకు కొంత విరమం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసి త్వరితగతిన ఎన్నికల నిర్వహించాలని సంబంధిత అధికారులకు తెలియజేయడంతో ఆగమేఘన మీద అధికారులు రంగంలోకి దిగి ఎన్నికల షెడ్యూల్ కు ముహూర్తం ఖరారు చేశారు చేశారు.జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు, పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పకడ్బందీగా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఓటర్ల లిస్టును సిద్ధం చేసి ఉంచగా నామినేషన్ ప్రక్రియను సజీవుగా నిర్వహించేందుకు వార్డు స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అన్ని అంశాలను క్రోడీకరించి అభ్యర్థుల వివరాలను ఓటర్లకు తెలిసే విధంగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈసారి ఎన్నికలకు తక్కువ సమయం ఉండటంతో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అన్ని అంశాలను తమవైపు మలుచుకునే విధంగా ఎత్తులకు పై ఎత్తు వేసే విధంగా అభ్యర్థులు రంగంలోకి దిగుతున్నారు. డబ్బు, మద్యం, కుల ప్రాతిపదికన, అన్ని రకాల ప్రలోభాలను ప్రయోగించనున్నారు. ఖమ్మం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకునే పనిలో నిమగ్నమైంది. మండల కేంద్రాలకు చేరిన పోలింగ్ బాక్సులు. జిల్లా వ్యాప్తంగా జరగనున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఇప్పటికే పోలింగ్ బాక్స్ లను మండల కేంద్రాలకు తరలించారు. ఎన్నికలకు ఒక రోజు ముందుగా ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించనున్నారు. అభ్యర్థుల పేర్లు ఖరారు ఆయన వెంటనే బ్యాలెట్ పేపర్లను ముద్రించనున్నారు. పంచాయతీ ఎన్నికలు ఈసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.

# మావోయిస్టులకు లొంగుబాటు తప్పదు



## నారాయణపూర్ జిల్లాలో 28 లొంగుబాటు

### మీడియా సమావేశంలో బస్తర్ ఐజి సుందర్‌రాజ్

**చర్ల,నవంబర్ 25,(ప్రభాతవార్త)**

మావోయిస్టు ముఖ్యనేతలు దేవ్ జీ కేంద్ర కమిటి సభ్యుడు రాందార్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు బర్సె దేవా మరికొంత మంది మావోయిస్టులు కూడా లొంగిపోవాలని బస్తర్ ఐజి పట్టులింగం సుందర్ రాజ్ సూచించారు.నారాయణ పూర్ జిల్లా మంగళవారం 28 మావోయిస్టులు లొంగిపో యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో శాంతిని నెలకొల్పేందుకు పునరావాస విధానం అమలుచేస్తుంది అని ఈ పథకానికి ఆకర్షితులై అనేక మంది ఇప్పటికే లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారని అన్నారు.లొంగిపోయిన 28మందిలో 19మంది మహిళా మావోయిస్టులు ఉన్నారని వీరందరిపై 89లక్షల రివార్డు ఉందని అన్నారు. లొంగిపోయిన వారిలో పిఎల్ జి ఏ 6 బెటాలియన్ సభ్యుడు ఏరియా కమిటి సభ్యుడు మిలటరీ ప్లాటూన్ కమిటి సభ్యులు సైనిక్ ప్లాటూన్ సభ్యులు ఎస్ జడ్ సిఎం భాస్కర్ గార్డు బృందం సరఫరా సభ్యుల బృందం ఎల్ ఓ ఎస్ కమిటి మెంబర్లు ఉన్నారని తెలిపారు.నారాయణపూర్ జిల్లా పోలీసులు భద్రతా బలగాల సమన్వయంతో సత్ఫలితాలు సాదిస్తున్నారని అన్నారు.

ఈ సమావేశంలో కలెక్టర్ పతిష్టా మమగై రాబిన్సన్ గుడియా నారాయణపూర్ ఐఏఎస్ శ్రీమతి ఆకాంక్ష శిక్ష ఖల్లో జిల్లా పంచాయతి అధికారి రోషన్ సింగ్ అస్వాల్ సిఆర్ పిఎఫ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## 19 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

### అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన 19 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందించారు.ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లగా పదోన్నతి కలిపించారు. అందులో నలుగురు మహబూబాబాద్ జిల్లా,14 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, ఒకరిని ఇతర విభాగానికి కేటాయిస్తు బదిలీ చేశారు.

## వడ్డీ లేని రుణాలతో మహిళల పొదుపు శక్తి, వ్యాపార దక్షత పెరుగుతోంది

### కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

### మహిళా శక్తితో జిల్లా అభివృద్ధి వేగవంతం అవుతుంది

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త:**



మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రూ.304 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాలు విడుదల కావడం మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మాట్లాడుతూ..జిల్లాకు మొత్తం రూ.10 కోట్లు 74 లక్షల విలువైన వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసింది అని తెలిపారు. అశ్వరావుపేటకు రూ.2.70 కోట్లు, భద్రాచలంకు రూ.1.51 కోట్లు, కొత్తగూడెంకు రూ.1.97 కోట్లు, పినపాక రూ.2.66 కోట్లు, ఇల్లందుకు రూ.1.38 కోట్లు కేటాయించగా, మొత్తం 11,423 మహిళా సంఘాలకు లబ్ది చేకూరిందని వివరించారు. రుణాలను సమర్థవంతంగా వినియోగించుకొని కొత్త పరిశ్రమలను స్థాపించి మహిళా కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా వైపు రాష్ట్ర, జాతీయ స్థాయి పరిశ్రమలు ఆసక్తి గా చూస్తున్న నేపథ్యంలో మహిళా సంఘాలు కొత్త సాంకేతిక పద్ధతులను, ప్రయోగాత్మక యూనిట్లు, మరిన్ని ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో 50 శాతం అటవీ ప్రాంతం ఉన్న నేపథ్యంలో అటవీ ఉత్పత్తుల ఆధారంగా మరిన్ని యూనిట్లు స్థాపించేందుకు మహిళలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఫర్నిచర్ తయారీ శిక్షణలో మహిళల అధిక పాల్గొనడం మహిళా శక్తి ప్రతిభకు సాక్ష్యమని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘ అధ్యక్షులు మండే హనుమంతరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య,అదనపు డి ఆర్ డి ఏ నీలేష్ ద్వాక్రా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీడ్ మొక్కజొొన్న కంపెనీలు అగ్రిమెంట్లు ఇచ్చేలా అధికారులు జోక్యం చేసుకోవాలి

**. కొణిజర్ల నవంబర్ 25 ప్రభాత వార్త:**

సీడ్ మొక్కజొొన్న విత్తన (ఆడ-మగ) పంటను సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఆయా విత్తన కంపెనీల ఆర్గనైజర్లతో స్పష్టమైన అగ్రిమెంట్ చేసుకోవాలని, తద్వారా పంట నష్టపోతే, దిగుబడి రాకపోతే రైతులకు నష్టపరిహారం చెల్లించేలా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకోవాలని, వర్షాలు, వరదలు, తుఫాన్లు, ఉరుములు, గాలివానలు వంటివాటితో పంటలు దెబ్బతిన్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించడంలో విఫలమైందని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె ఖాసీం ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని కొణిజర్ల, మల్లుపల్లి, రామనరసయ్య నగర్, తీగల బంజర, సిద్ధి నగర్, సింగరాయపాలెం గ్రామాల్లో రైతులు, కూలీలతో కలిసి కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఆరుగాలం పడ్డ చెమటోడ్చి కష్టానికి తగ్గట్టుగా గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరోప క్కవర్షాలు, వాతావరణ మార్పులతో పంటలు నష్టపోవడం వల్ల పెట్టుబడులు కూడా తిరిగి రాక రైతులు అప్పుల ఊబిలో మునిగిపోతున్నార ఆవేదన వ్యక్తం చేసినారు.ఇదిలా ఉండగా కౌలు రైతులు భూమి



కౌలు డబ్బులు కట్టలేక, పిల్లల చదువులు, కుటుంబ పోషణ కూడా కష్టమై తీవ్రమైన పరిస్థితిగా ఆత్మహత్యలే దిక్కని రైతులు వాపోతున్నారని పేర్కొన్నారు ఈ ఏడాది పత్తి పంట 100 వచ్చినా కూడా ఎక్కువ వర్షాల వల్ల నాణ్యత తగ్గి రైతులు కింటాకు3,000 కూలీలకు చెల్లించాల్సి రావడంతో తీవ్ర నష్టాలు చవిచూశారు. ప్రైవేట్ వ్యాపారస్తులు పత్తి కొనుగోలు చేసి సీసీఐ కేంద్రాలలో అమ్ముకుంటున్నారని రైతులు వద్ద పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతం పేరుతో అనేక కొర్రీలు పెట్టి రైతులను అనేకబ్బందులకు గురి చేస్తున్నారని చివరికి దళారీలకే పత్తిని తక్కువ రేటుకు అమ్ముకునే పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుందని రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు అదే సమయంలో ఎరువుల ధరలు, పురుగు మందుల ధరలు భారీగా పెరగడంతో పంట సాగు వ్యవసాయదారులకు భరించలేని భారం అయిందని తెలిపారు. పత్తి తర్వాత రెండో ఆదాయ వనరుగా రైతులు ఆడ-మగ మొక్కజొొన్న పంట వేస్తున్నారు. అయితే ఏ రైతు పంట వేస్తున్నాడో కంపెనీకి తెలియదు. ఏ కంపెనీ విత్తనం ఇస్తుందో రైతుకు తెలియదు. పంట నష్టపోతే కంపెనీలు, ఆర్గనైజర్లు ఎవ్వరు ముందుకు రావడం లేదు. సబ్ ఆర్గనైజర్లు ఆర్గనైజర్లు రేట్లు తమ ఇష్టానుసారంగా నిర్ణయిస్తుండడం గమనార్హం.గతంలో మొక్కజొొన్నపంట పూర్తయ్యి ఎనిమిది నెలలు అవుతున్నా బాధిత రైతులకు మొక్కజొొన్న డబ్బులు ఇవ్వలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇది రైతులను పూర్తిగా ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసిందని ఆరోపించారు ప్రభుత్వాల ముందుకు వచ్చి ఆడ-మగ మొక్కజొొన్న విత్తనాలు ప్రభుత్వమే రైతులకు విచ్చి రైతులకు జవాబుదారితనంగా ప్రభుత్వం ఉండాలని, రైతులతో స్పష్టమైన అగ్రిమెంట్లు లేకుండా విత్తనం ఇవ్వడాన్ని పూర్తిగా ఆపేలా చెర్యలు తీసుకోవాలని కోరినారు. పంట పండిన తర్వాత కనీస గిట్టుబాటు ధర రైతుకు రాజ్యాంగబద్ధ హక్కుగా ఇవ్వాలి. రైతులు నష్టాలలో కూరుకుపోతున్న తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ముందుకు వచ్చి రైతుల నష్టాలను ప్రభుత్వమే ఆదుకోవాలి కోరుతున్నాం పాల్గొన్న రైతులు ఏ శ్రీనివాసరావు చల్లా వెంకటేశ్వర్లు బ్రహ్మ య్యచల్ల ఉపేందర్ మోహన్ రావు చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ రాయితీ కింద రూ.73 లక్షల చెక్కులు అజంతా మండల సమైక్య కు అందజే సిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త: కామేపల్లి అజంతా మండల సమైక్యకు వడ్డీ రాయితీ కింద 73 లక్షల రూపాయ ల చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.అజంతా మండల సమైక్య అధ్యక్షురాలు కు, సెర్ప్ ఎపిఎం వెంకట రామారావు కు అట్టి చెక్కులను అందజే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలతో మహిళా సంఘాలు ఆర్థిక బలోపేతం.ఎమ్మెల్యే

**ఆలేరు, నవంబర్ 25, ప్రభాతవా ర్త**

వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి దోహదం చేస్తున్నాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. ఆలేరు నియోజకవర్గ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మంజూరు చెక్కుల పంపిణీ కార్యక్రమం, మంగళవారం ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి డీ ఆర్ డీ ఓ నాగిరెడ్డి అధ్యక్షత , తెలంగాణ రాష్ట్ర మహిళా కోఆపరేటివ్ చైర్మన్ బాంద్రు శోభారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయిలయ్య మాట్లాడుతూ.గత ప్రభుత్వంలో మహిళా సంఘాలు నిర్వీర్యం అయ్యాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోంది.జిల్లా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరైన వివరాలను యాదాద్రి భువనగిరి జిల్లాకు మొత్తం 18 కోట్లు మంజూరవగా, ఎనిమిది మండలాల్లో 7.30 కోట్ల రుణాలు సాధించడం మహిళా ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు. చైర్మన్ బాంద్రు శోభారాణి మాట్లాడుతూ.మహిళా సంఘాల అభివృద్ధి కోసం సోలార్ ప్రాజెక్టులను ఆలేరు ప్రాంతంలో ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు.మహిళల ఆర్థిక స్వయం సమృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆమె వివరించారు. తద్వారామహిళలు తమ కుటుంబాలను బలోపేతం చేసుకునే అవకాశాలు పెరుగుతున్నాయి అని పేర్కొన్నారు.పెట్రోల్ బంక్ కేటాయింపు డిమాండ్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు రేణుక, పల్లవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షులు నీలం పద్మ, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, ఏ పి ఎం సత్యనారాయణ, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, సుంకరి విక్రమ్, కర్రే అజయ్, తుంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య,

**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన చల్ల ఎల్లయ్య ఉమా దంపతు ల కుమార్తె మానస, కుమారుడు వెంకటే శ్వర్లు ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,జిల్లా నాయకులు తోటకూరి శివయ్య ఆశీర్వదించారు.మంగళవారం ముచ్చర్ల లక్ష్మీ ఫంక్షన్ హాల్ మంగళవా రం నిర్వహించిన ఓణిల వేడుక, పంచ కట్టు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సిబ్బంది చల్ల లక్ష్మయ్య, బత్తుల మల్లయ్య, దేవుండ్ల కొండ, సొసైటీ చైర్మన్ లు పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపా టి సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నా థ్ రెడ్డి, మండల నాయకులు దేవేండ్ల రామకృష్ణ, బండి ఉపేందర్, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాలత్ బావ్ సింగ్, నల్లమోతు వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మండలం లో మూడవ విడతలో పంచాయతీ ఎన్నికలు

**కారేపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీల ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల చేసిన క్రమంలో సింగరేణి మండలం లో మూడో విడత యందు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. మూడవ విడతకు సంబంధించి సంబంధించి. డిసెంబర్ మూడో తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై డిసెంబర్ 17వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. మండలంలో 356 పోలింగ్ కేంద్రాలు 45411 మంది ఓటర్లు ఉన్నారు. సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీలకు కారేపల్లి పంచాయతీ మినహా 40 పంచాయితీలు ఏజెన్సీ గ్రామపంచాయతీలు. అయితే సింగరేణి గ్రామపంచాయతీ ఓసి జనరల్ కావడం తో సర్పంచ్ ఎన్నిక రసవత్తరంగా మారనుంది.

## సమస్య ఏదైనా పరిష్కారం మాత్రం పి ఆర్ టి యు కె సాధ్యం.

**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**




సమస్య ఏదైనా పరిష్కారం మాత్రం ఒక్క పి ఆర్ టి యు కె సాధ్యమని ఆ సంఘం నాయకులు మంగళవారం స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మారినా పరిష్కారం కానీ ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు చెల్లింపు, పెండింగ్ 5 డిఏ ల ప్రకటన, పిఆర్సి ప్రకటన,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27 నుండి 28 వరకు 30 గంటల నిరాహార దీక్షను ఖమ్మం న్యూ కలెక్టర్ ఆఫీస్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.ఈ మేరకు రూపొం దించిన ప్రచార పత్రాలను కామేపల్లి మండలం లో ఆవిష్కరించారు.ఈ కార్య క్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిట్టల రాములు,తే జావత్ వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు గుడి పూడి శ్రీనివాసరావు,మండల అసోసి యేట్ అధ్యక్షులు ఎం.మురళీధర్ రెడ్డి, కార్యదర్శి సుధాకర్ రెడ్డి,ఎం శ్రీనివాసరావు, డీవీ.సత్యం,ముజాహిద్,అంజయ్య, విజయ,వరలక్ష్మి, ప్రసాద్, శివ,రమప్రభ, రాంబాబు,శంకర్ తదితరులు పాల్గొన్నా రు.

## వైరామండలం లో మొదటి విడతలో పంచాయతీ ఎన్నికలు

**వైరా రూరల్ నవంబర్ 25 (ప్రభాతవార్త )**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీల ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల చేసిన క్రమంలో వైరా మండలంలో మొదటి విడత యందు 22 గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడతకు సంబంధించి. నవంబర్ 27వ తేదీ నుండి తొలి విడత తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై డిసెంబర్ 11.వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. మండలంలో 200 వార్డులకు 200పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన వడ్డెర సంక్షేమ సంఘం నేత

**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన చల్ల ఎల్లయ్య ఉమా దంపతుల కుమార్తె మానస,కుమారుడు వెంకటేశ్వ ర్లు ను అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నేత, మండల అధ్యక్షులు రాయల వీరన్న ఆశీర్వదించారు.మంగళ వారం ముచ్చర్ల లక్ష్మీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మానస ఓ నీల వేడుక, వెంకటేశ్వర్లు పంచకట్టు వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాస్ రావు,మాజీ ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య,మాజీ వార్డ్ మెంబర్ ఉపతల రాము,గుంజి నరసింహారావు,మిషన్ భగీరథ సిబ్బంది చల్ల లక్ష్మయ్య, దేవేండ్లకొండ, బత్తుల మల్లయ్య,డి.కృష్ణయ్య,చల్లా కోటి కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పన పిచ్చయ్య,డి. జానయ్య కె.రామారావు,డి.బాబు,డి.బిక్షం ,సిహెచ్ వీరన్న,ఎల్లయ్య,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలకు పోడుపట్టాలు, కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

### వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య

### -ఐటిడిఏ ముందు ధర్నా

భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :

బ్రతుకు తెరువు కోసం పొట్ట చేతపట్టుకుని వలసలు వచ్చిన ఆదివాసీల సాగులో ఉన్న పోడుభూములకు పట్టాలివ్వాలని, వారి పిల్లల చదువులు కోసం కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రేసు మాట్లాడుతూ పరిస్థితులు అనుకూలించక బ్రతుకు జీవుడా అంటూ అటవీ ప్రాంతాలకు వలసలు వచ్చి అనేక మంది ఆదివాసీలు జీవనం సాగిస్తున్నారని, దశాబ్దాల కాలంగా వారు నివసించే అటవీ ప్రాంతాల్లో పోడుసాగు చేసుకుని వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. వలసల వానులను ఇక్కడి అధికారులు ద్రోహులు చిత్రీకరించి వారు సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వకుండా వేదింపులకు గురిచేస్తున్నారని, అటవీ అధికారులు సైతం వంటలను ధ్వంసంకేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని పౌరులైన ఆదివాసీలు అడవుల్లో జీవించే హక్కుతో పాటు స్వదేశంలో ఏ మూలైనా బ్రతికే హక్కు ఉందని, దీనిని కాదనే అధికారం ఎవ్వరికీ లేదన్నారు. అమాయక ఆదివాసీలపై అధికారులు పెత్తనం చేస్తూ ఇష్టాను సారంగా వ్యవహరించడం సరైంది కాదని మండిపడ్డారు. బడాబాబులు కంపెనీలు నెలకొల్పుకునేందుకు నామమాత్రపు ధరకు వందలాది ఎకరాల భూములను దారాదత్తం చేస్తున్న ప్రభుత్వాలు ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలిచ్చేందుకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ప్రశ్నించారు. కుర్చీ వేసుకుని పోడుపట్టాలు




పంపిణీ చేస్తామని చెప్పిన బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కొద్ది మందికి మాత్రమే పోడుపట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించి ఆదివాసీలకు న్యాయం చేయాలన్నారు. మరో ప్రక్క ఆదివాసీల పిల్లలకు కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు కొర్రీలు పెడుతున్నారని, వలన వచ్చినంత మాత్రనా వారి పిల్లలు చదువుకోకుండా బ్రతుకులు ఎదుగూ బొదుగూ లేకుండా ఆగిపోవాల అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఆదివాసీల పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ వారికి కుల ధృవీకరణ వత్రాలు మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మౌళిక నదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు పట్టణాలపై మాత్రమే దృష్టి పెడుతున్నాయని, ఇప్పటికై మారుమూల గ్రామాల సమస్యల పరిష్కారానికి ఐటిడిఏ కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు చొరవచూపకుంటే దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ కార్యాలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సాధనపల్లి సతీష్, మాజీ జెడ్పిటిసి గుగ్గిళ్ల లక్ష్మి, యువజన నాయకులు వజ్రా నరేష్ వ్యవసాయకార్మిక సంఘం నాయకులు మడకం దేవా, మాదయ్య, అనీల్, రాంబాబు, కోవాసి లక్ష్మయ్య, కలమ బుజ్జయ్య, వంజం సోనా, కుంజా భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి మృతి బాధాకరం

### -నివాళులు అర్పించిన సీఐటీయూ, సీపీయం

సారపాక,ప్రభాతవార్త :

అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి మూర్తి బాధాకరమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కృష్ణవేణి భౌతికకాయానికి సీఐటీయూ జెండా కప్పి నివాళులు అర్పించారు. అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ... సిఐటియు కార్యకర్తగా అంగన్వాడీ సమస్యల పైన చురుకైన కార్యకర్తగా పనిచేశారని, ఏ సమస్య వచ్చినా ముందు ఉండి అంగన్వాడి టీచర్‌లను ఏకం చేసి ముందుకు నడిచేవారని,అటువంటి నాయకురాలు కృష్ణవేణి ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం బత్తుల మాట్లాడుతూ.. కృష్ణవేణి తన చిన్నతనం నుంచే అందరిలో కలిసిమెలిసి ఉండే కృష్ణవేణి అకాల మరణం బాధాకరమైందని అన్నారు. అలాంటి సరుకైన కార్యకర్త సిఐటియు కు లేకపోవటం ఎంతో బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడిపీఓ సలోమి, సీపీఐ పేరాల శ్రీను, కే.నర్సింహారవు, ఐటీసీ నాయకులు



సాజుద్దీన్ , కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ వాసుదేవరావు, బీఆర్ఎస్ నాయకులు తుపాకుల రవి, అంగన్వాడీ ఆయాలు, టీచర్లు, భాజపా నాయకులు బాలు నాయక్, కేసగాని శ్రీనివాస్ గోడ్, అంగన్వాడి మండల కార్యదర్శి అనసూర్య, లీల, హేమలత, కళ్యాణి, ఎల్ పద్మ, వారితో పాటు,సిఐటియు అంగన్వాడి టీచర్లు, ఏఐటియూసి టీచర్లు, సీపీయం నాయకులు మేడిపల్లి వెంకట్, ఎస్.కె అబీద, ఎస్.కె హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై రాజకీయ వివక్షత తగదు

### - బిసిలకు 22శాతం రిజర్వేషన్‌లను పట్టిష్టంగా అమలు చేయాలి

### - బీసీ రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ పునర్ ఆలోచనచేసి న్యాయం చేయాలి

### - బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు

ఖమ్మం, నవంబర్ 25, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు హామీ ఇచ్చారన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున జీవో నెంబర్ 46 ప్రకారం బీసీలకు 22 శాతం అమలు అమలు చేయకుండా 11.7 శాతం అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. జీవో 46 ప్రకారం బీసీలకు 22శాతం రిజర్వేషన్ ను అమలు చేయకుండా 11.7శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దారుణం అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు బీసీ రిజర్వేషన్లపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 22 శాతం అమలయ్యేంతవరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి జేఏసీ నాయకులు, పిట్టల నాగేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, పెరుగు వెంకటరమణ యాదవ్, కొలిచెలం గీత, చల్ల హనుమంతు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.




# నారాయణ విద్యాసంస్థల ఎదుట పిడిఎస్‌యు ధర్నా

### - ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిపై మండిపాటు

ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త:




ఖమ్మం జిల్లాలోని నారాయణ విద్యాసంస్థల అక్రమాలపై పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా మండిపడింది. నారాయణ,విద్యా సంస్థలు విద్యార్థులకు పాఠాలు బోధించే కొంతమంది అధ్యాపకులు అసభ్యకరమైన, అవమానకరమైన మాటలతో విద్యార్థులను వేధించడం కాలేజీ కి అనుమతులు లేకుండా అడ్మిషన్లు ఒకచోట చేసి, తరగతులు మరొకచోట నిర్వహించడం, విద్యా చట్టాలను బహిరంగంగా ఉల్లంఘించడమేనని పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మండిపడ్డారు. ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు జిల్లా కలెక్టర్ ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.మంగళవారం వెలుగుమట్లలోని నారాయణ జూనియర్ కాలేజీ వద్ద పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "అనుమతి లేకుండా అడ్మిషన్లు, అక్రమంగా తరగతులు, అధిక ఫీజులు, తల్లిదండ్రులపై మోసం.. ఇవన్నీ జరుగుతున్నా జిల్లా అధికారులు ఎక్కడున్నారు? ఎందుకు చూడడం లేదు? రాష్ట్ర విద్యాశాఖ నిద్రలో ఉందా?" అంటూ ప్రశ్నించారు.విద్యార్థులకు పాఠాలు బోధించే కొంతమంది అధ్యాపకులు అసభ్యకరమైన, అవమానకరమైన మాటలతో విద్యార్థులను వేధించడంఏంటని ప్రశ్నించారు."విద్యార్థులపై అసభ్య ప్రవర్తన చేసిన అధ్యాపకులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, సస్పెండ్ చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారులను అలాగే ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు."విద్యార్థుల భద్రత ప్రభుత్వం "కార్పొరేట్ యాజమాన్యాల నుంచి ఎవరు ముడుపులు తీసుకుంటున్నారు?అని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థల లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా, ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు మాత్రమే కొమ్ముకాస్తోంది. నియంత్రణ లేకుండా ఫీజుల దోపిడీ, అనుమతుల దందా, బ్రాంచ్‌ల మాఫియా నడుస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారు." అన్నారు.ఒక చోట పర్మిషన్ పొంది, మరో 2-3 చోట్ల బ్రాంచ్‌లు నడపడం దుర్మార్గం అన్నారు.తక్షణమే ప్రభుత్వం ఖమ్మం జిల్లా అధికారులు స్పందించి "అనుమతి లేని కాలేజీ ల అడ్మిషన్లు వెంటనే నిలిపివేయాలి.అక్రమంగా నడుస్తున్న బ్రాంచ్‌లను సీజ్ చేయాలి.విద్యార్థులపై అసభ్య ప్రవర్తన చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఆ కాలేజీ ల పైన చర్యలు తీసుకొవాలని లేని యెడల "కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, అక్రమాలపై జిల్లా వ్యాప్తంగా భారీ ఉద్యమాలు ప్రారంభిస్తాం" అని పి.డి.ఎస్.యూ హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు సాధిక్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ ఖమ్మం టౌన్ అధ్యక్షులు హరి చంద్ర ప్రసాద్, జిల్లా నాయకులు సురేష్, తరుణ్, సిద్దు, శివ, జెశ్వంత్, మరియు కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడుల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**చంద్రుగొం ప్రభాతవార్త:** మహిళలపై దాడుల వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రతిభ విద్యాలయం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయం నుండి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ సాగింది. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. విద్యాలయంలో జరిగిన సదస్సులో కరాస్పాండెంట్ యండీ ఖాజాహుసేన్, హెడ్ కానిస్టేబుల్, యం రవి,





కానిస్టేబుల్ యం రామస్వామి, బీ రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్కే పర్వీన్, అరుణ, స్వాతి, షబాన, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహిళా శక్తికరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త నవంబర్ 25:



రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మేయర్ పాల్గొని లబ్ధిదారులకు రుణాల సొమ్మును అందజేశారు. ఈ నియోజకవర్గంలో 996 మహిళా సంఘాలకు ..99.95 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఉచిత బస్సు ప్రయాణం, ..500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక పథకాలను ప్రజలకు చేరవేస్తోంద్ధి అని పేర్కొన్నారు. సన్నబియ్యం ద్వారా



ప్రతి కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు ఉపాధి, ప్రయాణం సులభతరం అయ్యిందని తెలిపారు. వడ్డీ లేని రుణాలను మహిళలు తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి, చిన్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి వినియోగించుకోవాలని సూచించారు. మేయర్ మాట్లాడుతూ, రఘునాథపాలెం మండలంలో సాగునీరు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, స్వామి నారాయణ విద్యాసంస్థలు, మెడికల్ కాలేజ్ వంటి కీలక సంస్థలు మండలంలోనే ఏర్పడుతున్నాయి. పిల్లలను ఉన్నత విద్య చదివించి భవిష్యత్తు బాగు చేయాల్ఠి అని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ, ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 1395 మహిళా స్వయం సహాయక సంఘాలలో, ఈ దశలో 996 సంఘాలకు ..99.95 లక్షల రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. వచ్చిన నిధులను గ్రూపుగా చర్చించి సద్వినియోగం చేసుకుంటే, పదింతలు లాభాలు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై. హన్మంతరావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కార్పొరేటర్లు లక్ష్మి ్ర, నీరజ, వైష్ణవి, తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఏపిఎం జ్యోతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ స్త్రీ శక్తి నూతన మహిళా సమాఖ్య ఎన్నిక

కల్లూరు, నవంబర్ 25, ప్రభాతవార్త:



కల్లూరు నూతన మున్సిపాలిటీ పరిధిలోని 17 గ్రామ సమాఖ్యలు సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సమైక్య ఓబి సభ్యులు రిసోర్స్ పర్సన్లు సమన్వయంతో టిఎంసి సుజాత ఆధ్వర్యంలో నూతన పట్టణ మహిళా సమాఖ్య ఎన్నిక ఐదుగురితో జరిగింది .నూతనముగా ఈ సమాఖ్య పేరు స్త్రీ శక్తి మహిళా సమైక్యగా నామకరణ చేశారు. అధ్యక్షులుగా కంభంపాటి వెంకటలక్ష్మి ్ర, కార్యదర్శిగా చింతపల్లి రమణ, కోశాధికారిగా ధరావత్ దివ్య ,పెరిక ప్రియాంక సహాయ కార్యదర్శిగా, షేక్ షహనాజ్ ఉపాధ్యక్షులుగా, నూతన పట్టణ స్త్రీ శక్తి మహిళా శక్తి గా ఎంపికయ్యారు. వీరికి త్వరలో బ్యాంకు ఖాతా ప్రారంభించి పట్టణ స్త్రీ శక్తి సమైక్య ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధికి జీవనోపాదులు కల్పనకు రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంసి నరేష్ పర్సనల్ మహిళా సమాఖ్యలు పాల్గొన్నారు నూతన మహిళా సమైక్యంగా ఎన్నికైన వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయటమే ప్రభుత్వ లక్ష్యం..

## - రూ4,కోట్ల67 లక్షల చెక్కులను మహిళలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త :



ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కోటి మంది మహిళల లను మూడు విడతలుగా రూ 700 కోట్లువడ్డీ లేని రుణాలు అందించి కోటీశ్వరులను చేయడమే లక్ష ్యంగా పెట్టుకున్నారని ఇందులో భాగంగా ఇప్పటివరకు రూ 304 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అన్నారు. సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్ లో మంగళవారం నియోజకవర్గ స్థాయిలోని ఐదు మండలాలకు చెందిన స్వయం సహాయక గ్రూపు సంఘాల మహిళ లకు రూ 4 కోట్ల 67 లక్షల 35 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు సాధికారత దిశగా వారి కాళ్ళ మీద వారు నిలబడాలని ఉద్దేశంతో వివిధ రకాల పథకాలు తో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మహిళలకు అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. సత్తుపల్లి



నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు 10 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని ఈ రుణాల పేరుతో మహిళలు వివిధ రకాల వ్యాపారాలు చేసుకొని ఉపాధి పొందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలకు సూచించారు. నియోజకవర్గంలోని మహిళలందరూ ప్రభుత్వం ఉచితంగా అందించిన ఇందిరమ్మ చీరలను ధరించి ఒక యూనిఫామ్ గా రావడంతో ఎంఆర్ గార్డెన్ లో పండగ వాతావరణంలా కనిపించింది. ముందుగా ఏఐసీసీ అధినేత సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు లా ఫ్లెక్సీ ఫోటోలకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు ,భాగం నీరజా చౌదరి , ఐదు మండలాలకు చెందిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు, పున్నం సత్యనారాయణ, మాణిక్యరావు ,సాంబశివుడు, సిహెచ్ నాగేశ్వరరావు, కావ్య, రాజారావు, లు తో పాటు , ఏపీఎంలు కె.వి సుబ్బారావు, జ్యోతి ప్రసన్న, అశోక్ రాణి, వీ కల్పన, రవికుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ ప్రముఖులు మందపాటి ముత్తారెడ్డి, గాది చెన్నారావు, కమలపాషా, పింగళి శామ్యూల్, అధికారులు అనాధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు అయినవారిలో ఉన్నారు.

# మండల వ్యాప్తంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 25:



వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముందుగా డ్వాక్రా గ్రూపు మహిళలకు చీరలను ఆయా సంఘాల ముఖ్యుల ద్వారా నిబంధనల ప్రకారం అందజేస్తున్నారు. మంగళవారం గాంధీనగర్ గ్రామ పంచాయతీ, సాయిరాం తండా గ్రామ పంచాయతీ, అనంతారం గ్రామపంచాయతీ, మాచినేనిపేట తండా గ్రామపంచాయతీతో పాటు పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్, ఉసికల వెంకటేశ్వర్లు, కొర్సా రమేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఓపెన్ వెయిట్‌లిఫ్టింగ్‌లో జిల్లాకు నాలుగు పతకాలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:





వరంగల్ జిల్లాలోని కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో నవంబర్ 21 నుండి 23 వరకు జరిగిన 11వ రాష్ట్ర స్థాయి ఓపెన్ వెయిట్‌లిఫ్టింగ్ క్రీడా పోటీలలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు మొత్తం నాలుగు పతకాలు సాధించారు. సీనియర్ విభాగంలో కమ్మాల అక్షి త కాంస్య పతకం, శ్వేత వెండి పతకం, జూనియర్ విభాగం... వెన్నెల కాంస్య పతకం, బాలుర యూత్ విభాగంలో ఆశ్రీత దివాకర్ వెండి పతకం సాధించారు. ఈ విజేతలకు స్పోర్ట్స్ మంత్రి వాకాటి శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా పతకాలు అందించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను భద్రాద్రి జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసిరెడ్డి నరేశ్ కుమార్, జనరల్ సెక్రటరీ చైతన్య, ట్రెజరర్ విజయ్ కుమార్, అలాగే కోచ్‌లు చైతన్య, రమేష్ లు అభినందించారు. అదనంగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్ట శంకరయ్య కూడా విజేతలకు అభినందనలు తెలిపారు.

# భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం కావాలి...

## - సిఐటియు 4వ జిల్లా మహాసభల పిలుపు

## - సీఐటీయూ జిల్లా నేతల ప్రెస్ మీట్




**కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

సిఐటియు జిల్లా కార్యాలయం మంచి కంటి భవన్ నందు జరిగిన ప్రెస్ మీట్ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి , జిల్లా సహాయ కార్యదర్శులు కే సత్య, భూక్య రమేష్ ,మాతంగి రాజేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కే బ్రహ్మచారి మాట్లాడుతూ... ఈనెల 23, 24 తేదీలలో మణుగూరు పారిశ్రామిక పట్టణ కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియూ నాలుగో మహాసభలు ఘనంగా జరిగాయని 375 మంది ప్రతినిధులు 25 మంది ముఖ్య అతిథులు 40 మంది ఆహ్వానితులతో ఈ మహాసభలు విజయవంతంగా జరిగాయని ఆయన తెలిపారు మహాసభ జయప్రదం కోసం హార్దికంగా ఆర్థికంగా సహకరించిన వారందరికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్మిక వర్గానికి అభినందనలు తెలిపారు. ఈ మహాసభలలో పలు తీర్మానాలపై చర్చించి ఆమోదించి భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం అయ్యే విధంగా మిలిటెంట్ పోరాటాలకు రూపకల్పన చేయాలని మహాసభ నిర్ణయించిందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్మిక వర్గానికి ఆరోగ్య విషయంలో ఉపయోగ పడేవిధంగా ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని అమలు చేయాలనీ తెలిపారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు కార్మికులకు అమలు చేయాలని ఆయన అన్నారు జీతాలు పెంచలేదని ఉద్యోగ భద్రత లేదని ఉన్న వేతనాలు తగ్గించేసి పని గంటలు పెంచే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. సిఐటియు నాలుగో జిల్లా మహాసభలలో 45 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. 16 మందితో జిల్లా ఆఫీస్ బ్యారేర్స్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏజే రమేష్, జిల్లా అధ్యక్షులుగా కే బ్రహ్మాచారి ,కోశాధికారిగా జి పద్మ ,ఉపాధ్యక్షులుగా పిట్టల అర్జున్ ,గద్దల శ్రీనివాస్, దొడ్డ రవికుమార్, బి వెంకటరాజు, ఈసం వెంకటమ్మ, సహాయ కార్యదర్శులుగా.. కే సత్య, జీ ధనలక్ష్మి ు, భూక్య రమేష్, విజయగిరి శ్రీనివాస్, వజ్జా సుశీల ,బండారు శరత్, మాతంగి రాజేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కార్మిక కోడ్లు - 40 కోట్ల అసంఘటిత కార్మికులకు చారిత్రాత్మక లాభం

## - రాజకీయ ప్రయోజనాల కోసం కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయి



**కొత్తగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త:**

కార్మిక కోడ్లు – 40 కోట్ల అసంఘటిత కార్మికులకు చారిత్రాత్మక లాభం కలుగుతుందని ఏబికేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ అన్నారు. కొత్తగూడెంలోని బిఎంఎస్ భవన్‌లో మంగళవారం జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్పొరేట్ ఏరియా అధ్యక్షులు జీ.వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక కోడ్లు కార్మికులందరికీ అనుకూలంగా ఉండడంతో బిఎంఎస్ వాటిని పూర్తిగా స్వాగతిస్తున్నదని తెలిపారు. వలస పాలన కాలంలోని పాత చట్టాలను మార్పు చేసి, ఈ కోడ్లు ఈ చట్టాలను పూర్తిగా ఆధునిక, పారదర్శక, ఏకీకృత, కార్మికకేంద్రిత వ్యవస్థను తీసుకువస్తున్నాయని చెప్పారు. 14 జాతీయ కార్మిక సంస్థల వేదిక" అయిన కాంసెంట్ ఈ సంస్కరణలను వికసిత భారత్ 2047 లక్ష్యానికి దారితీసే చారిత్రాత్మక అడుగుగా అభివర్ణిస్తోందని వివరించారు. అసంఘటిత, వలస, గిగ్, ప్లాట్‌ఫారమ్, అనధికార రంగాల దాదాపు 40 కోట్ల మంది కార్మికులు తొలిసారిగా చట్టబద్ధమైన సామాజిక భద్రత వ్యవస్థలోకి రావడం ఈ కోడ్ల అత్యంత కీలకమైన ప్రయోజనమని చెప్పారు. ఈఎస్ఐసి తరహా ఆరోగ్య సేవలు, పింఛన్‌లింక్డ్ ప్రయోజనాలు, ప్రసూతి రక్షణ, వికలాంగుల సహాయం, సంక్షేమ పథకాల పోర్టబిలిటీ వంటి సేవలు ఇప్పుడు అందుబాటులోకి రానున్నాయన్నారు. ప్రతి కార్మికుడికి ఫార్మల్ అపాయింట్మెంట్ లెటర్ తప్పనిసరి కావడం, అలాగే జాతీయ కనీస వేతనం కంటే తక్కువ వేతనం దేశంలో ఎక్కడ అమలు చేయకూడదనే నిబంధన వల్ల అనౌపచారిక ఒప్పందాలు, అన్యాయ కత్తిరింపులు, సేవా రికార్డు లేమి వంటి దోపిడీలు తగ్గిపోతాయని తెలిపారు. డిజిటల్ వేతన వ్యవస్థలు పారదర్శకత మరియు బాధ్యతను పెంచుతాయని చెప్పారు. కార్మిక భద్రత, వ్యావసాయిక ఆరోగ్యం, భద్రత కమిటీలు, సాంకేతికత ఆధారిత తనిఖీలు, మహిళల కార్మికుల భద్రత వంటి అంశాలపై కోడ్లు తీసుకొచ్చిన మెరుగుదలలు అంతర్జాతీయ ప్రమాణాలకు తగినవని పేర్కొన్నారు. ఈ కోడ్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్య సంస్థలు, కార్మిక సంఘాలు, నిపుణులతో జరిగిన విస్తృత సంప్రదింపుల ఫలితమని, కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే సంఘాలు కార్మికులను తప్పుదారి పట్టిస్తున్నందుకు విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీఎస్ పవన్ కుమార్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు), బి. రామ్ సింగ్, జి. వెంకటరెడ్డి, ఎం. శ్రీనివాస్, వినయ్ (ఉపాధ్యక్షులు),మొగిలి పాక రవి, నాగప్రసాద్, ఉట్ల గణేష్, ఏ. వెంకటేశ్వర్లు, ఠాగూర్, బాలకృష్ణ, శివ, డి. నాగేశ్వరరావు, వీర కుమార్, రాజేష్, సుధాకర్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాపకొల్లు జడ్పీహెచ్ఎస్‌లో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 25:**

మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆగస్టు నెల నుంచి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" ద్వారా విద్యార్థులకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సాంస్కృతిక మార్పిడి, పరస్పర అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించింది. ఇందులో భాగంగా భాష, సంస్కృతి, సంప్రదాయాలు, కళ, వంటకాలు, క్రీడలు మరియు పర్యాటకం వంటి రంగాల గురించి వివరిస్తారు. దీని ద్వారా దేశం యొక్క ఐక్యత, సమగ్రతను బలోపేతం చేయడం లక్ష ్యంగా అమలు చేస్తున్నారు. పాఠశాలలో హర్యాన్వి లాంగ్వేజ్ పదాల పరిచయం, హర్యాన్వి వంటలను పరిచయం చేసి ఆయా వంటలు తయారీ చేయడం, హర్యాన్వి డ్రెస్ కల్చర్ ని పలు సన్నివేశాలలో ప్రాక్టీస్ చేయించడం, సాంస్కృతిక నృత్యాలను పరిచయం చేసి శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం హర్యాన్వి ఫ్యాషన్ పరేడ్, హర్యాన్వి ఫుడ్ ఫెస్టివల్, హర్యాన్వి కల్చరల్ మీట్ (నృత్యాలు) కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఇంచార్జ్ గా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు జయశ్రీని ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

# నూతన డిసిసి ప్రెసిడెంట్ తోట దేవి ప్రసన్నకు సన్మానం..

**రుద్రంపూర్, నవంబర్ 25 ప్రభాతవార్త:**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి నూతన డిసిసి ప్రెసిడెంట్ గా తోట దేవి ప్రసన్న నియామకం అయిన సందర్భంగా చుంచుపల్లి మండల ధన్బాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు, మహిళలు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో, పుష్పగుచ్ఛాలతో, శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా గా డిసిసి ప్రెసిడెంట్ ఉన్నత పదవి రావడం మాకు మరీ ముఖ్యంగా ఆడవారికి గర్వంగా ఉందని మహిళలు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో



ధన్బాద్ గ్రామపంచాయతీ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# నాలుగు కోడ్‌లను వ్యతిరేకిస్తూ జిఎంకు మెమోరాండం

**రుద్రంపూర్, నవంబర్ 25 ప్రభాతవార్త:**



29 చట్టాలుగా ఉన్న లేబర్ కోడ్స్ ను 4 కోడ్ లుగా నల్ల చట్టాలుగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వర్యంలో కొత్తగూడెం జనరల్ మేనేజర్ శాలెం రాజుకు మెమరాండం ఇవ్వడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సూచన మేరకు సింగరేణి వ్యాప్తంగా మంగళవారం రోజున కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ఆల్ హెచ్వోడీలకు మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని సంఘాలు ఐఎన్టీయుసీ, ఏఐటీయుసీ, సిఐటియు, హెచ్ఎంఎస్, టీబీజీకేయస్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాషా, సిహెచ్ సాగర్, ఈ. మోహన్ రెడ్డి, కే నటరాజ్, మల్లికార్జున్ రావు, సెంట్రల్ నాయకులు, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, ఏం కొమరయ్య, బ్రాంచ్ సెక్రెటరీ కాసాల సమ్మయ్య, సంఘవీర ఐమన్స్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొజ్జ వెంకటస్వామి, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ భరత్, భాను కమల్, నాగ మోహన్, సాంబమూర్తి, బాలు, అంకుష్, నజీర్, కొప్పుల కుమార్, హైమద్, సలిగంటి శ్రీనివాస్, బాబాద్దీన్, జడల చంద్రశేఖర్, గుంట పరుశురాం, సుతుకు జయరాజ్, తెల్లాకుల రమేష్, డి శ్రీనివాస్, ఘన్ శ్యామ్, రమేష్, శ్రీనివాస్, కిరణ్,ఆల్ మైన్స్, సేఫ్టీ,టెంపుల్, కమిటీ మెంబర్స్, నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు డిఎల్ఆర్ కార్మికులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఉద్యోగులందరూ పాల్గొన్నారు.